## భాషా వివాదానికి మరోసారి ఆజ్యం..

# బడ్జెట్‌లోనూ హిందీ వ్యతిరేకతే!

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, విద్యా విధానం, తమిళ భాష పరిరక్షణకు సంబంధించి ఈ బడ్జెట్ లో అనేక ముఖ్యమైన ప్రకటనలు చేయబడ్డాయి. అలాగే సర్వ శిక్షా అభియాన్ కింద తమిళనాడుకు ఇవ్వాల్సిన రూ.2150 కోట్లను కేంద్రం నిలిపివేసిందని, దీని వల్ల రాష్ట్రం నష్టపోతుందని కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం నిధులు నిలిపివేసినప్పటికీ ముఖ్యమంత్రి ఎం.కే స్టాలిన్ నాయకత్వంలో తమిళనాడు తన ద్విభాషా విధానాన్ని కొనసాగిస్తోంది. తమిళనాడు బడ్జెట్ లో ప్రకటనల తర్వాత తమిళనాడులో భాషా వివాదం మరింత తీవ్రమైంది. ఈ క్రమంలో రాష్ట్రంలో హిందీ వ్యతిరేక రాజకీయాలు తీవ్రమవుతాయని.. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరింత వివాదానికి దారితీయవచ్చని భావిస్తున్నారు. తమిళనాడులో హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరింత ఉధృతం చేసింది. దేశం మొత్తం ఉపయోగిస్తున్న రూపాయి సింబల్ ?ను మార్చివేసింది. దాని స్థానంలో తమిళ అక్షరాన్ని చేర్చింది. ఈ మేరకు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2025-2026 బడ్జెట్ ప్రతిపాదనల్లో రూపాయి సింబల్‌ను తొలగించింది. తమిళ అక్షరాన్ని జోడించింది. ఇక్కడ ప్రత్యేకత ఏంటంటే.. మొదటిసారిగా ఒక రాష్ట్రం ? చిహ్నాన్ని మార్చింది. దేశంలో తొలిసారిగా ఒక రాష్ట్రం జాతీయ కరెన్సీ చిహ్నాన్ని తిరస్కరించింది. తమిళనాడు బడ్జెట్ లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, విద్యా విధానం, తమిళ భాషా పరిరక్షణకు సంబంధించి అనేక ముఖ్యమైన ప్రకటనలు చేశారు. తమిళ భాష పరిరక్షణ, ప్రచారం కోసం మ్యూజియం ఏర్పాటును బడ్జెట్ లో ప్రకటించారు. ఈ మ్యూజియం మధురై ప్రపంచ తమిళ సంగమ సముదాయంలో నిర్మించబడుతుంది. తమిళ భాష ప్రాచీనత, నిరంతర పరిణామాన్ని ప్రదర్శిస్తుంది. జాతీయ విద్యా విధానం-2020లోని త్రిభాషా విధానంపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వం మధ్య వివాదం పెరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై హిందీని రుద్దడానికి ప్రయత్నిస్తోందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆరోపించారు. వాస్తవానికి, కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం కింది త్రిభాషా విధానాన్ని అమలు చేయాలనుకుంటోంది. త్రిభాషా సూత్రం ప్రకారం హిందీ, ఇంగ్లీష్, ఓ స్థానిక భాషను విద్యార్థులు నేర్చుకోవచ్చు. కానీ తమిళనాడు ప్రభుత్వం ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. హిందీకి వ్యతిరేకంగా తన వైఖరిని స్పష్టం చేసింది. గత ఒక నెల నుంచి ఈ వివాదం తీవ్రమవుతోంది.

# జన్మతః పౌరసత్వం రద్దుపై సుప్రీంకోర్టుకెక్కిన ట్రంప్

మొదటి పేజి తరువాయి

ట్రంప్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. తాత్కాలిక సొలిసిటర్ జనరల్ సారా హారిస్ ఈ పిటిషన్ సాధారణమైనదని చెప్పుకొచ్చారు. మూడు దిగువ కోర్టుల్లో దాఖలైన పిటిషన్లను వ్యక్తిగత స్థాయికే పరిమితం చేయాలని ఆమె న్యాయస్థానాన్ని కోరారు. అంతేగాక, జన్మతః హక్కు రాజ్యంగబద్ధమా..?కాదా..?అన్న విషయంపై అభిప్రాయాన్ని మాత్రం కోరలేదు. ఈ ఆదేశాలు దేశ ఎగ్జిక్యూటివ్ విభాగాన్ని రాజ్యంగపరమైన విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నాయన్నారు.

ట్రంప్ ఉత్తర్వులపై..

ట్రంప్ జారీ చేసిన ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు తీవ్రమైన న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నాయి. మేరీల్యాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్ రాష్ట్రాల్లో పిటిషన్లు దాఖలు కావడంతో కోర్టులు ఇంజెక్షన్ ఆర్డర్లు జారీ చేశాయి. ఇటీవల ట్రంప్ సర్కారు తొలగించిన పలువురు ప్రొబేషనరీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ఆరు ఏజెన్సీలకు కాలిఫోర్నియాలో న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అక్రమ వలసలను నిరోధించడానికి, ప్రభుత్వ బడ్జెట్‌ను తగ్గించడానికి, సమాఖ్య శ్రామిక శక్తిని తగ్గించడానికి ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. దీనిపై దేశవ్యాప్తంగా కోర్టుల్లో చట్టపరమైన ప్రతిష్టంభనను ఎదుర్కొంటున్నారు. కాగా.. ఇప్పటివరకు జన్మతః పౌరసత్వ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగింది. అయితే, తాజాగా ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దీనికి బ్రేక్ పడింది. ట్రంప్ ఉత్తర్వుల ప్రకారం.. బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా, ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ.. శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు.

# నియోజకవర్గాల మార్పు.. ఏపీ, తెలంగాణకు మేలే!

మొదటి పేజి తరువాయి

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఆందోళన బాటపట్టాయి. అయితే.. కేంద్రం మాత్రం నియోజకవర్గా లు తగ్గబోవని చెబుతోంది. ఇదిలావుంటే.. ఏపీ, తెలంగాణలకు మాత్రం డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా మేలు జరుగుతుందని మేధావులు చెబుతున్నారు. విభజన చట్టం ఈ రెండు రాష్ట్రాలకు రక్షణ ఛత్రంగా మారుతుందని అంటున్నారు. 2014 నాటి రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు అసెంబ్లీ స్థానాల్లో మార్పులు వస్తున్నాయి. ఏపీకి ప్రస్తుతంఉన్న 175 స్థానాలకు గాను మరో 50, తెలంగాణకు కూడా 35-45 స్థానాల వరకు పెరగనున్నాయి. ఇది చాలా ఆశావహ వ్యవహారం. తద్వారా.. ఇప్పటి వరకు లైన్‌లో ఉన్న చాలా మంది నాయకులకు అవకాశాలు చిక్కుతాయి. అంతేకాదు.. పార్టీలు కొత్తగా చేర్చుకునే నాయకులకు, యువతరానికి కూడా భారీ ఎత్తున నియోజకవర్గాలు పెరిగి పోటీకి పోటీ ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇక, పార్లమెంటు విషయానికి వస్తే.. ఈ విషయం విభజన చట్టంలో లేదు. కానీ, ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం..ఏపీకి 25 స్థానాలు ఉంటే.. ఇవి 32కు పెరగనున్నాయి. అంటే.. ఏడు నియోజవర్గాలు పెరగనున్నాయని తెలుస్తోంది. వీటిలో పెద్ద నియోజకవర్గాలు ఎక్కువగా ఉన్నాయి. గుంటూరు, అల్లూరి జిల్లాల్లో రెండేసి చొప్పున కొత్త నియోజకవర్గాలు ఏర్పడనున్నాయి. అదేవిధంగా తెలంగాణలో ప్రస్తుతం 17 పార్లమెంటు స్థానాలు ఉంటే.. ఇవి 3 నుంచి 4కు పెరగనున్నాయి. కరీంనగర్, నిజామాబాద్ వంటి పెద్ద నియోజనకవర్గాలను రెండుగా విభజించే అవకాశం ఉంది. అయితే.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. నిజామాబాద్‌ను రెండు నియోజకవ ర్గాలు చేయాలన్న ప్రతిపాదన ఉన్నా.. ఇది బీజేపీకి బలమైన నియోజకవర్గంగా ఉండడంతో దీనిని విడదీసి కొత్తది ఏర్పాటు చేయకపోవచ్చని తెలుస్తోంది.

## ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా..

# బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం సెటైర్లు

మొదటి పేజి తరువాయి

చట్ట సభల్లో ప్రజాస్వామ్యానికి నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభకు అధిపతి స్పీకర్ అని అన్నారు. అలాంటి అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్‌ను పట్టుకుని 'సభ మీ ఒక్కడిదే కాదు' అని కామెంట్ చేయడం సభా హక్కును ఉల్లంఘించడమేనని అన్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడింది తప్పని బీఆర్ఎస్ అధినాయకత్వం చెప్పకపోవడం దురదృష్టకరమని ఫైర్ అయ్యారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన వాళ్లే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం అంటూ అసెంబ్లీ అవరణలో నిరసనకు దిగడం హస్యాస్పదమని అని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడే విషయంలో బీఆర్ఎస్ పార్టీ కి కనీస జ్ఞానం రావాలని అన్నారు. సభలో ఎలా ఉండాలో.. సభా వేదికపై ఎలా ప్రవర్తించాలో తెలిసి కూడా అలా చేస్తున్నారంటే.. వారిలో ఏదో దుర్బుద్ధి ఉందనేది స్పష్టం అర్థం అవుతోందని విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. ఉభయ సభలకు కొన్ని సంప్రదాయాలు, పద్ధతులు ఉంటాయని తెలిపారు. స్పీకర్ ఓ దళిత బిడ్డ కాబట్టే ఆయనపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. గతంతో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న నాడు శాసన మండలి చైర్మన్‌పై కాగితాలు పడేశారని తమ పార్టీకి చెందిన సభ్యులను సస్పెండ్ చేస్తే అప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అని గులాబీ పార్టీపై మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను

# అంగీకరించకపోతే టీటీడీతో తేల్చుకుంటాం

మొదటి పేజి తరువాయి

మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనాలు కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టీటీడీ పాలక మండలి చేసిన ప్రకటనను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నరు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, వేసవి సెలవుల్లో తమ సిఫార్సు లేఖలపై వచ్చే భక్తులకు దర్శనాలు కల్పించాలని, లేదంటే టీటీడీతో తేల్చుకుంటామని ఆయన అన్నారు. ఈ విషయంపై తిరుమల తిరుపతి దేవస్థానం వెంటనే స్పందించాలని అన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని బీఆర్ నాయుడు నాయకత్వంలోని టీటీడీ బోర్డు ప్రకటించిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేలకు అనుమతి ఉండగా, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రాంత ఎమ్మెల్యేలకే పరిమితం కావడం బాధాకరమని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల పట్ల వివక్ష ఉండవద్దని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎలాగైతే సిఫార్సు లేఖలను అంగీకరించారో, ఇప్పుడు అలాగే అంగీకరించాలని కోరారు. ఈ విషయంలో చంద్రబాబు జోక్యం చేసుకోవాలని కోరారు.

# రాష్ట్రంలో భానుడి భగభగలు.. వడగాలులు

మొదటి పేజి తరువాయి

40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ఉత్తర తెలంగాణ అన్ని జిల్లాల్లోనూ 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణకేంద్రం తెలిపింది. ప్రధానంగా ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో తీవ్రమైన ఎండలతోపాటు వడగాలులు కూడా వీస్తాయని అన్నారు. కాగా మార్చ్ 19 వరకు రాష్ట్రంలో ఈ హీట్ వేవ్ కొనసాగుతుందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. రానున్న రెండురోజులపాటు రాష్ట్రంలో ఎల్లో అలర్ట్ విడుదల చేశారు. అత్యవసరం అయితే తప్ప పగటిపూట బయటికి రావొద్దని హెచ్చరించారు. రాజధాని హైదరాబాద్ లో కూడా 39-40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని సమాచారం. అయితే ఒక్క తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఇదే ఎండ తీవ్రత ఉన్నట్టు భారత వాతావరణశాఖ వెల్లడించింది.

# ప్రతీ మంత్రి ప్రభుత్వం - పార్టీ మధ్య సమన్వయం తో వ్యవహరించాలి

మొదటి పేజి తరువాయి



జిల్లాల పర్యటనలో పార్టీ కార్యాలయాలకు వెళ్లాలని స్పష్టం చేసారు. వైసీపీతో సంబంధాలు కొనసాగించే నేతలను ఉపేక్షించేది లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు.

అవకాశం ఇవ్వద్దు

టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు కీలక అంశాలను ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని వివరించారు. జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని సీఎం నిర్దేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలని స్పష్టం చేసారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని చంద్రబాబు నిర్దేశించారు.

చంద్రబాబు క్లారిటీ

జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని చంద్రబాబు సూచించారు. పర్యటనల సంఖ్య పెరగాలన్నారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాల యానికి తప్పకుండా వెళ్లాలని కోరారు. ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూ డదని చంద్రబాబు తేల్చి చెప్పారు. తాను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని స్పష్టం చేసారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నామని చెప్పుకొచ్చారు.

ప్రభావం చూపించాలి

సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరని పేర్కొన్నారు. వైసీపీ వారిని దరిచే రనివ్వొద్దని చంద్రబాబు సూచించారు. నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని చెప్పారు. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారన్నారు. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదవుల కోసం అందించాలని సీఎం సూచించారు. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తామన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తామని వెల్లడించారు. నామినేటెడ్ పదువుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. పదవులు తీసుకున్నట్లు కాదు...ఎన్నికల్లో ప్రభావం చూపించాలని చంద్రబాబు పేర్కొన్నారు.

పదవుల పై క్లారిటీ

మొదటి సారే పదవులు రాలేదని అనుకోవద్దని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహారించాలని హితబోధ చేసారు. ప్రజలకు ఆమోద యోగ్యమైన పరిపాలన మనం అందించాలన్నారు. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానామని చంద్రబాబు స్పష్టం చేసారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలని సూచించారు.

సమన్వయం ఉండాలి

రెండు కిలో వాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తామని చంద్రబాబు వెల్లడించారు. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పా టు చేస్తామని వివరించారు. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్ టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని పార్టీ నేతలకు చంద్రబాబు స్పష్టం చేసారు.

# అమరావతికి పునర్నిర్మాణానికి శ్రీకారం

మొదటి పేజి తరువాయి

మట్టిని ఆయన తీసుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత రాజధాని పనులు ప్రారంభమయ్యాయి. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా రాజధాని నిర్మాణానికి అడుగులు వేసింది. పనులను పలు జోన్లుగా విభజించి మొదలుపెట్టింది. కేంద్రప్రభుత్వ రంగ సంస్థలకు కూడా ఇక్కడ స్థలాలను కేటాయించింది. అదేవిధంగా విట్, ఎస్ ఆర్ ఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు కూడా ఇక్కడ తమ బ్రాంచ్ లను ఏర్పాటు చేశాయి. ఆ సమయంలోనే సచివాలయం అసెంబ్లీ భవన నిర్మాణాలను పూర్తి చేశారు. హైకోర్టు భవనాలను కూడా నిర్మించారు.2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కొద్ది రోజులకే రాజధానిపై తమ మనసులో మాట వ్యక్తం చేసింది. ఏపీలో మూడు రాజధానులు నిర్మిస్తామంటూ అసెంబ్లీలో అప్పటి సీఎం జగన్ ప్రకటించారు. ఇంకోవైపు అమరావతి రాజధానిని పూర్తిగా నిర్లక్ష్యం కూడా చేశారు. దీంతో పనులు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి. రాజధాని రైతులు ఉద్యమ బాట పట్టారు. దాదాపు 5ఏళ్ల పాటు వారి ఉద్యమం ఉవ్వెత్తున సాగింది. వారి ఉద్యమాన్ని ప్రభుత్వం అణచి వేసింది. 2024 లో మళ్ళీ ప్రభుత్వం మారిపోయింది. వైసీపీ ఓటమిని చవి చూసింది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. వెను వెంటనే చంద్రబాబు నాయుడు అమరావతి నిర్మాణం పనులను మళ్ళీ ప్రారంభించేందుకు పూనుకున్నారు. రాజధాని నిర్మాణం ప్రస్తుత స్థితిగతులపై అంచనా వేయటానికి ఐఐటీ బృందాన్ని, ఢిల్లీ నుంచి నిపుణులను ఇ క్కడకు రప్పించారు. ఎన్డీఏ ప్రభుత్వానికి ఇక్కడి తెలుగుదేశం, జనసేన మద్దతు కూడా ఇవ్వడంతో రాజధానికి నిధులు కూడా వెంటనే సమకూరాయి. ప్రపంచ బ్యాంకు నుంచి, ఏడీబీ బ్యాంక్ నుంచి రుణాలు సమకూరాయి. కేంద్ర ప్రభుత్వం కూడా 15 వేల కోట్ల రూపాయలు రాజధానికి అందజేసింది. హడ్కో రాజధాని కట్టడానికి రుణం ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. మూడేళ్లలో ఏపీ రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతున్నారు. నిధులు కూడా సమకూరడంతో పనులకు టెండర్లు పిలిచారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి ను నరేంద్ర మోడీని పిలిపించి ఆయన చేతులుగా శంకుస్థాపన చేసిన రాజధాని పనులకు మరొకసారి ప్రారంభించాలని భావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన దాదాపు ఖరారు అయింది. ఆయన వచ్చే నెల 15వ తేదీన అమరావతికి రానున్నారు. దీంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమరావతి పనులు వేగం పుంజుకోనున్నాయి.

# రహస్య సమావేశం సిగ్గుచేటు: కేటీఆర్



హైదరాబాద్ : తెలంగాణ బీజేపీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహస్యంగా సమావేశం కావడం సిగ్గుపడాల్సిన విషయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులు ఉన్నారని రంకెలు వేసే రాహుల్ గాంధీకి, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలతో దొరికిపోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకునే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీకి చెందిన కొందరు నాయకులు రేవంత్ రెడ్డితో రహస్యంగా భేటీ అవుతున్నారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన ఆరోపణలు చేసినట్టు వచ్చిన పత్రికా కథనాన్ని తన 'ఎక్స్' వేదికగా పంచుకున్న కేటీఆర్ విమర్శలు గుప్పించారు. "బీజేపీ నేతలతో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహస్య సమావేశాలా.. సిగ్గు.. సిగ్గు..!" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అధికారిక సమావేశాలు నిర్వహించాలి కానీ ఈ చీకటి సమావేశాలు పెట్టడమేమిటని ప్రశ్నించారు. ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయాలు తెలంగాణ నేలపై ఇంత వరకు ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు.ఒకవైపు బయటకు బీజేపీ నేతలతో కుస్తీపడుతున్నట్లు పోజులు కొట్టి, దొంగచాటుగా దోస్తీ చేసే ఈ నీచ సంస్కృతికి తెరలేపడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఏ గూడుపుఠాణి చేయడానికి ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారో దమ్ముంటే ముఖ్యమంత్రి బయటపెట్టాలని కేటీఆర్ నిలదీశారు. పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా, ఒక్క సమీక్ష నిర్వహించే సమయం లేని ముఖ్యమంత్రికి, ఈ రహస్య సమావేశాలకు మాత్రం సమయం దొరకడం క్షమించలేని ద్రోహమని అన్నారు. అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రిగా ముద్రపడి, ఇక ఏ క్షణంలోనైనా తన సీఎం కుర్చీ చేజారే సూచనలు కనిపించడం వల్లే ముఖ్యమంత్రి బీజేపీతో ఈ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోందని అన్నారు. ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని ఆగంచేసి, డర్టీ పాలిటిక్స్ చేస్తున్న ఈ రాబందు రాజకీయాలను తెలంగాణ సమాజం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించదని పేర్కొన్నారు. రెండు ఢిల్లీ పార్టీలకు తెలంగాణ సమాజం కర్రు కాల్చి వాతపెడుతుందని ఆయన పేర్కొన్నారు.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ నా బాధ్యతను మరింత పెంచారు

అమరావతి : జనసేన నాయకుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు కొణిదెల నాగబాబు ఏపీ శాసనమండలిలోకి అడుగుపెట్టబోతున్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా గెలుపొందారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా నాగబాబు స్పందిస్తూ... తాను ఎమ్మెల్సీ అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన బాధ్యతను మరింత పెంచారని చెప్పారు. ప్రభుత్వ పాలనలో ప్రజాసేవ చేసేందుకు తనను ఎమ్మెల్సీ చేసిన చంద్రబాబు, పవన్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. తనతో పాటు ఎమ్మెల్సీలుగా ఎన్నికైన బీద రవిచంద్ర, సోము వీర్రాజు, గ్రీష్మ ప్రసాద్, తిరుమల నాయుడులకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని నాగబాబు అన్నారు. నామినేషన్ దాఖలు చేసే సందర్భంగా తనతో పాటు ఉన్న మంత్రులు నాదెండ్ల మనోహర్, నారా లోకేశ్, విష్ణుకుమార్ రాజు, కొణతాల రామకృష్ణలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇన్నేళ్ల తన రాజకీయ ప్రయాణంలో తనతో కలిసి పని చేసిన సహచరులకు, మిత్రులకు, మీడియా ప్రతినిధులకు... ముఖ్యంగా జనసేన పార్టీ నేతలు, జనసైనికులు, వీర మహిళలు, మొత్తం జనసేన కుటుంబానికి ఆత్మీయ అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. మరోవైపు నాగబాబును మంత్రిని చేస్తామని గతంలోనే చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే.

## అసెంబ్లీ టికెట్లు రానివారికే పదవులు..


# రేవంత్ సంచలన నిర్ణయం




హైదరాబాద్ : పదవుల పంపిణీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసిన తర్వాత, మిగతా పదవుల విషయంలో.. మంత్రివర్గ విస్తరణపై చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఢిల్లీలో పార్టీ నాయకత్వంతో భేటీ కానున్నారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఆయన ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది. రేవంత్ పార్టీ హైకమాండ్‌తో తన అనుబంధాన్ని ప్రస్తావిస్తూ, భవిష్యత్‌లో పదవుల కేటాయింపు విషయంలో స్పష్టతనిచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేస్తానని ఆయన తెలిపారు. ఇప్పటికే పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు కేటాయిం చామని చెప్పారు. అదనంగా అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌లకు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించామని గుర్తు చేశారు. డీసీసీ అధ్యక్షులందరికీ కూడా పదవులు ఇచ్చామని తెలిపారు. గాంధీ కుటుంబంతో తన అనుబంధం గురించి ప్రస్తావిస్తూ, ఫొటోలు తీసి చూపించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై తమ వైఖరిని మరోసారి స్పష్టంగా వెల్లడించారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న నిర్మలా సీతారామన్ తమిళనాడుకు మెట్రో రైలు ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించారని, అయితే తెలంగాణ అంశాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించడం లేదని విమర్శించారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి ఇస్తే సరిపోతుందని, బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. డీలిమిటేషన్ విధానంపై డిప్యూటీ సీ జానాఎం భట్టి విక్రమార్కరెడ్డి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామని చెప్పారు. అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించిన తర్వాత డీఎంకే సమావేశంలో తమ వైఖరిని ప్రకటిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు ప్రజాసమస్యలపై చర్చించకుండా రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో జరుగుతున్న పరిణామాలపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు.

# ఉగాది తర్వాత వారందరికీ ఇళ్ల పట్టాలు.. మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన!

మొదటి పేజి తరువాయి



శ్రీ భగవాన్ మహవీర్ గోశాలను, నూతన సముదాయాలను కేంద్రమంత్రి పెమ్మసానితో కలిసి ప్రారంభించారు.

మంత్రి నారా లోకేష్

చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మంగళగిరిలో తనకు మెజార్టీ ఇచ్చారని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరి నియోజవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల సమయంలో కోరానని.. అప్పుడే అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయిలో మూడో అత్యధిక మెజార్టీ సాధించానని.. ప్రజలు తనను దీవించారని అన్నారు. ప్రజలకు రుణపడి ఉంటానని.. మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం ప్రారంభించామని చెప్పారు.

ఉగాది తర్వాత..

'ప్రభుత్వ, కొండ పోరంబోకు, చెరువు, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారు.. ఇంటిపట్టాల కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. గురువారం మొదటి పట్టా ఇప్పటంలో జనరేట్ అయింది. మొదటి విడతలో సుమారుగా 5 వేల మందికి ఉగాది తర్వాత ఇళ్ల పట్టాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. రెండో విడత, మూడో విడతలో మిగిలిన ఇళ్ల పట్టాలు అందిస్తాం' అని లోకేష్ వివరించారు.

త్వరలో పనులు ప్రారంభం..

'కాలువలు, అటవీ భూముల్లో ఇళ్ల పట్టాలకు కొంత సమయం పడుతుందని ఆనాడే చెప్పాను. కేంద్రమంత్రి పెమ్మసాని సహకారంతో రైల్వే మంత్రిని కలిసి రైల్వే భూములు క్రమబద్ధీకరించాలని కోరినప్పుడు సానుకూలంగా స్పందించారు. ఇందుకు పెమ్మసాని కృషి ఎంతో ఉంది. నిడమర్రు గేటువద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి విషయంలో కూడా పెమ్మసాని చొరవ తీసుకున్నారు. త్వరలో పనులు ప్రారంభించబోతున్నాం. ఇళ్ల పట్టాల విషయంలో మహానాడు ప్రాంతంలో రీటైనింగ్ వాల్ నిర్మించాలని ప్రజలు కోరారు. ఇప్పటికే నిధులు కేటాయించాం. డిజైన్ పనులు జరుగుతున్నాయి. 4 లైన్ల రోడ్డు కూడా నిర్మిస్తాం' అని లోకేష్ హామీ ఇచ్చారు.

100 అభివృద్ధి పనులు..

'పార్కులు, చెరువులు, స్మశానాలు, కమ్యూనిటీ భవనాలు, రైతు బజార్లు, బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి.. ఇలా దాదాపు 100 అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అన్ని డిజైన్లు పూర్తయ్యాయి. టెండర్ దశకు వచ్చాయి. ఏప్రిల్, మే మాసంలో పూర్తిచేసి భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్ పైప్ లైన్, గ్యాస్, పవర్ కూడా ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఏపీలో ఎన్నడూ జరగనివిధంగా పనులు చేస్తాం' అని మంత్రి వ్యాఖ్యానించారు.

జ్యూయలరీ పార్క్ ఏర్పాటు..

'మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటు చేస్తాం. భూములు కూడా పరిశీలించడం జరిగింది. డిజైన్ వర్క్ జరుగుతోంది. స్వర్ణకారులను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. వారికోసం కార్పోరేషన్ ఏర్పాటుచేశాం. ఈ బడ్జెట్ లో నిధులు కూడా కేటాయించడం జరిగింది. స్వర్ణకారులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం' అని లోకేష్ చెప్పారు.

ట్రాఫిక్ సమస్యకు చెక్..

'మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను 8 నుంచి 12 నెలల్లో పరిష్కరిస్తాం. సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తిచేసిన తర్వాత ఈ-11, ఈ-13, వెస్ట్రన్ బైపాస్‌ను జాతీయ రహదారికి అనుసంధానిస్తాం. సీతానగరంలో రీటైనింగ్ వాల్, 4లైన్ల రోడ్డు నిర్మిస్తాం. కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ట్రాఫిక్ మేనేజ్ మెంట్ డిజైన్ రూపొందిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ ప్రసాదం కార్యక్రమం కింద మంగళగిరిలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాలను అభివృద్ధి చేస్తాం' అని మంత్రి వివరించారు.

కక్ష సాధింపులు ఉండవు..

'కూటమి ప్రభుత్వంలో కక్షసాధింపులకు పాల్పడటం లేదు. చట్టాలను ఉల్లంఘించిన వారిపైనే చర్యలు తీసుకుంటాం. తప్పుచేసిన వారిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. వీసీల నియామకంలో పారదర్శకంగా వ్యవహరించాం. గతంలో తప్పుచేసిన వీసీలను వదిలిపెట్టం. గత వైసీపీ ప్రభుత్వం అమరావతిని సర్వనాశనం చేసింది. డీవాటరింగ్‌కే మాకు సమయం పట్టింది. అమరావతిలో పనులకు సంబంధించి టెండర్లు పూర్తయ్యాయి. ఏప్రిల్ లో పనులు ప్రారంభిస్తాం' అని నారా లోకేష్ స్పష్టం చేశారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించండి..

# ఎమ్ఈఓ ప్రసాద్

ప్రభుత్వ పాఠశాలలో

అన్ని రకాల సౌకర్యాలు అందిస్తున్నాము..హెచ్ఎమ్ పద్మావతి




అశ్వారావుపేట, ( జనం రిపోర్టర్ ) : అశ్వారావుపేట మండలం, అసుపాక ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్ఈఓ ప్రసాద్ రావు హాజరై మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాలలో వారికోత్సవం



జరపడం చాలా సంతోషకరం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారు అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని కావునా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలి అని కోరారు. ఈ సందర్భంగా నారాయణపురం కాంప్లెక్ హెచ్ఎమ్ పద్మావతి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు అందిస్తున్నామని, ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని కావున పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు. అనంతరం గతంలో పనిచేసిన రిటైర్ ఉపాధ్యాయులు పుల్లయ్య ఇదే పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలలో ఉన్న పలుపురు పూర్వ విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాల్మన్, శ్రీదేవి, ఫణికుమారి, నాగలక్ష్మి, లక్ష్మి, రాజేశ్వరి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## నాటు సారా వలన అనారోగ్యం

## నాటు సారా అమ్మిన విక్రరించిన చట్ట పరమైన చర్యలు



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : మన రాష్ట్రములో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న నవోదయం 2.0 కార్యక్రమములో భాగంగా ఈ రోజు అనగా 14.03.2025 తేదిన అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి వెంకటేశ్వర్లు ఆధ్వర్యములో ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ లు ఎస్ రామా రావు , పి రాజేంద్ర ప్రసాద్ మరియు స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తో కలిసి దిండి పంచాయతి పరిధిలో గల యేమినేనివారిపాలెం గ్రామంలో ర్యాలి నిర్వహించి అవగాహన సదస్సును ఏర్పాటుచేసారు . ఈ సదస్సులో అయన మాట్లాడుతూ నాటుసారాయి అపరిశుభ్రంగా ,అశాస్త్రీయ (నాటు) పద్దతిలో తయారు చేయడం వల్ల నాటుసారాయి నందు ఎక్కువ మోతాదులో విషపూరిత రసాయనాలు ఉండి ,తాగువారి ఆరోగ్యం క్రమముగా క్షిణి%శీ%చి వారితో పాటు వారి కుటుంబాలు ఆర్ధికంగా ,సామాజికంగా దెబ్బతింటాయి అని నాటుసారాయి అమ్ముట ,తయారు చేయుట ,రవాణా చేయుట మరియు కలిగి ఉండుట చట్టరీత్య నేరము అని ఈ నేరము చేసినవారికి 8 స%శీ%!! లు జైలు శిక్షతో పాటు 5 లక్షల రూపాయల జరిమానా విధించబడుతుంది అని తెలిపారు .మనమందరం చేయి చేయి కలిపి మన గ్రామాన్నిసారాయి రహిత గ్రామంగా మార్చుకుందామని అందరి చేత వాగ్దానం చేయించి గ్రామా కమిటిలను కూడా ఏర్పాటు చేసారు.పాత ముద్దాయిలను 25 మందిని బైండ్ ఓవర్ చేయించమని ప్రభుత్వం నాటు సారాయి పై ఉక్కుపాదం మోపిందని తెలిపారు.సారాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమే నవోదయం 2.0 కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అని అయన తెలిపారు. సారాయి తయరీ ,రవాణా ,అమ్మకం మరియు ముడి పదార్ధాల అమ్మకాల గురించి మీకు తెలిసిన సమాచారమును ఈ క్రింది నెంబర్లకు ఫోన్ లేదా వాట్సప్ ద్వారా తెలియ పరిచి నాటుసారాయి మరియు అక్రమ మద్యాన్ని అరికట్టుటకు సహకరిస్తారని ఆశిస్తున్నాను . సమాచారం ఇచ్చినవారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇస్తున్నాము అని తెలిపారు. ఈ సదస్సులో నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు .సమాచారం తెలుపవలసిన ఫోన్ నెంబర్లు జారీ చేసిన వారు:9490455599 9440902477 స్టేషన్ హౌస్ ఆఫీసర్ .14405ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్

## అమరచింతలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ కార్యకర్తలు అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు పి. శ్రీకాంత్ ఉపాధ్యక్షులు కే. ఆనంద్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అమరచింతలో జన సైనికులకు జనసేన పార్టీ ఆవిర్భవ శుభాకాంక్షలు తెలిపారు .మునుముందు ఈ జనసేన పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఇంకా ముందు కూడా ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని ఈ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో జనసైనికులు విచ్చేసి జయప్రదం చేయాలని అన్నారు. జనసేన పార్టీ అమరచింతలో కూడా ఆరంభం కావడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన జనసేన పార్టీ కోశాధికారి పి. గోపి ప్రధాన కార్యదర్శి వి. భార్గవ్ సోషల్ మీడియా ఇన్చార్జులు ఏ. పవన్ వి. శ్రీకాంత్, జనసేన సైనికులు ఎన్. నరేష్ , ఎండి. నవీద్, అజయ్, అఖిల్, వెంకటేష్, రామ్ జి, శివ, ప్రశాంత్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ సంబరాల్లో ఎమ్మెల్యే వాకిటి



ఆత్మకూరు/మక్తల్/ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం జరిగిన హెూలీ సంబరాల్లో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా, వాకిటి శ్రీహరి అనంతరం మక్తల్, ఆత్మకూర్ పట్టణాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు యువకులు ఎమ్మెల్యే కు రంగులు అంటించి శు భాకాంక్షలు తెలియజేశారు తరువాత ఎమ్మెల్యే తీన్ మార్ డ్రం కొట్టి అందరినీ ఉత్సహపరిచారు ఈ హెూలీ సంబరాల్లో మక్తల్, ఆత్మకూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ రమేష్ నల్లగొండ శ్రీనివాసులు తులసిరాజు యాదవ్ రహమతుల్లా , పట్టణ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాణిక్య వేల్ గారిలాంటి మానవతావాది మృతి బాధాకరం - ఎమ్మెల్యే గళ్ళా మాధవి.



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : ట్రిపుల్ ఎక్స్ అధినేత అరుణాచల్ మాణిక్య వేల్ గారిలాంటి మానవతావాది మృతి చాలా బాధాకరమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అరండల్ పేటలోని ఆయన నివాసములో మాణిక్య వేల్ భౌతికకాయాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... మాణిక్య వేల్ తమిళనాడు నుండి గుంటూరు వచ్చి చిన్నగా వ్యాపారం ప్రారంభించి అంచెలు అంచెలుగా ఎదిగి పెద్ద సంస్థను స్థాపించి గుంటూరులో వేలాదిమందికి ఉపాధిని కల్పించిన గొప్ప వ్యక్తి మాణిక్య వేల్ అని, ఆధ్యాత్మిక, సామజిక సేవా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున విరాళాలు అందించిన మాణిక్య వెల్ లాంటి వ్యక్తి మృతి తీరని లోటని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## మూలమల్ల పాండురంగ స్వామి దేవాలయంలో భజన కీర్తనలు



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో ఎంతో విశిష్ట విశేషమైనటువంటి శ్రీ శ్రీ పాండురంగ స్వామి పౌర్ణమి సేవా కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇట్టి కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన సైక భీమన్న కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ పాండురంగ స్వామి భజన మండలి ఆధ్వర్యంలోని భజన కీర్తనలతో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పౌర్ణమి సేవా కార్యక్రమాలు ఎల్లవేళల కొనసాగాలని పాండురంగ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు కుమ్మరి శేఖర్ కోరారు. ఇట్టి కార్యక్రమంలో కమిటీ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి వినయ్ కుమార్ రెడ్డి యుగంధర్ రెడ్డి గడ్డం భీమన్న సైకసహదేవ్ ఆనంద్ గౌడ్ గేర్ల సత్య రెడ్డి భగవంతు రెడ్డి వెంకట్ రెడ్డి వడ్ల రుద్రయ్య సునంద్ గౌడ్ పాకనాటి శ్రీనివాస్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ జోషి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో ఘనంగా హెూలీ వేడుకలు





అశ్వారావుపేట ( జనం రిపోర్టర్ ) : మండలంలో శుక్రవారం హెూలీ వేడుకలు అంబరాన్నంటాయి. యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు. వాడవాడలా హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి. కాలనీల్లోని ప్రధాన కూడళ్ల వద్దకు కాలనీ వాసులు చేరుకుని రంగులు చల్లుకున్నారు. చిన్నారులు, యువత, పెద్దలు స్నేహితుల వద్దకు వెళ్లి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## స్పీకర్ ప్రసాద్ కుమార్ కు క్షమాపణ చెప్పాలి బిఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల గౌరవం లేదు

జగదీష్ రెడ్డి శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలి:

రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్



రంగారెడ్డి జిల్లా ( జనం రిపోర్టర్ ) : శాసనసభ సమావేశాలలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అగౌరవంగా మాట్లాడిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. గురువారం శాసనసభ సమావేశాలలో భాగంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి స్పీకర్ ను ఉద్దేశిస్తూ ఈ సభలో మన అందరికీ సమాన హక్కులున్నాయి. మా తరపున పెద్ద మనిషిగా అక్కడున్నారు తప్ప ఈ సభ మీ సొంతం కాదు అనడం అవివేకమని ఆమె విమర్శించారు. అధికారం కోల్పోవడంతో అసహనంతో దిగజారుడు మాట్లాడడం నీతిమాలిన చర్య అని ఆమె ఘాటుగా స్పందించారు. శాసనసభ గౌరవ మర్యాదలను పాటించకుండా నోటికి వచ్చిన దురుసుతనాన్ని ప్రదర్శించడం సహేతుకము కాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు తన ముందు ఎక్కువ మాట్లాడొద్దని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అనడం మతి భ్రమించడమేనని ఆమె గెప్పి పొడిచారు. గత బిఆర్ఎస్ పరిపాలన సమయంలో పది సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన జగదీశ్ రెడ్డికి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఆమె ధ్వజమెత్తారు. శాసనసభ సమావేశాల నుండి సస్పెండ్ చేయడమే కాకుండా ఆయన శాసనసభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని గౌరవ పెద్దలను శ్రీజ్యోతిభీమ్ భరత్ కోరారు.

## హెూలీ సంబరాల్లో శంకర్పల్లి మాజీ సర్పంచ్ బిసోల్ల శ్రీధర్



రంగారెడ్డి జిల్లా ( జనం రిపోర్టర్ ) : శంకర్పల్లి శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలో హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ బిసోళ్ళ శ్రీధర్ పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ పిల్లలకు, యువకులకు రంగులు చల్లి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారందరితో కలిసి చిందులు వేశారు. వార్డు అంతా సందడి వాతావరణం నెలకొంది.

# ఛలో పిఠాపురం.. జయహెూ జనసేన పుష్కర కాలానికి పురస్కారం



వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ) : వేలేరుపాడు మండలం లోని కోయిదా, కట్కూరు, తాట్కూరుగొమ్ము, రేపాకగొమ్ము, నార్లవరం, మేడేపల్లి, రామవరం పంచాయతీల నుండి పెద్ద ఎత్తున మేచినేని, సంజయ్ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు, జనసేన నాయకులు పిఠాపురం లో జరుగుతున్న 12వ ఆవిర్భావ సభకు మండలం నుండి ర్యాలీగా తరలి వెళ్లారు,ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ 2014 పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటి వరకు ఎన్నో ఒడి దుడుకులను తట్టుకుని, ఎన్నో కష్టాలని ఎదుర్కొని జనసేన పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్ట పడ్డామ్ అని,చివరకు విజయం సాధించి 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి, బాలరాజు పిలుపు మేరకు నేడు పిఠాపురం సభకు వెళ్తున్నాం అని ఈ సందర్భంగా తెలియజేసారు. బీజేపీ మండల అధ్యక్షులు ఓలేటి, బాలకృష్ణ మాట్లాడుతూ జనసేన ఆవిర్భావ దినోత్సవం అనేది జనసైనికులకు ఒక పండుగ వంటిదని, కూటమి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మరెన్నో విజయాలను సాధించాలని, ఇలాంటి ఆవిర్భావ సభలు మరెన్నో జరుపుకోవాలని ప్రతి ఒక్క జనసేన నాయకులకు,కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుడియం, భాను,కార్యదర్శులు వంశీ, సాయి, కౌశిక్, కిరణ్, శ్రీను,, సంయుక్త కార్యదర్శులు బద్దుల, శివరామ్, చంటి, బంధం, వీరాస్వామి, మరియు జనసేన నాయకులు , ప్రవీణ్, పండు, మనోజ్, వనతయ్య, మల్లయ్య,మొదలైన వారు పాల్గొన్నారు

## జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు

-పోటెత్తిన భక్తులు -అమ్మవారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు

-ఘనంగా ఆలయంలో హెూలీ వేడుకలు



చొప్పదండి ( జనం రిపోర్టర్ ) : చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి పోటెత్తారు. ఈ మేరకు ఉదయం అమ్మవారికి అభిషేకాల అనంతరం ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు అమ్మవారిని సాంప్రదాయబద్ధంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు అనంతరం అమ్మ వారు పల్లకి పైన ఆసీనులు కాగా అశేష భక్తజన సంద్రంలో అమ్మవారి పల్లకి సేవ కొనసాగింది అమ్మవారి సేవలను కొనియాడుతూ పాడిన పాటలు మారుమోగగా ఆలయం చుట్టూ పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం ఆలయంలో అమ్మవారికి ఉంజాల్ సేవ నిర్వహించగా అమ్మవారి పాటలను పాడుతూ భక్తిశ్రద్ధల మధ్య ఆలయం మార్మోగింది జ్ఞాన సరస్వతి మాతాకీ జై లక్ష్మీ మాతాకీ జై లలితాదేవి మాతాకీ జై అంటూ భక్తులు అమ్మవారి కృపకు పాత్రులైనారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జై హనుమాన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలను అందించారు అనంతరం అన్న ప్రసాదాలను భక్తులు స్వీకరించారు ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు పసుపు కుంకుమలతో ఒకరికొకరు ముఖానికి పెట్టుకుంటూ ఆనందాలను పొందారు ఈ సందర్భంగా ప్రముఖ గాయకులు గడ్డం రమేష్ వడ్లూరు సుధాకర్ ఆలపించిన పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి వారిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వచనాలను అందించారు.

# రామవరం సర్పంచ్ ఆధ్వర్యంలో బోర్లు



వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ) : వేలేరుపాడు మండలం రామవరం పంచాయతీలో జీడిగింపు,రామవరం గ్రామాలకు మంచినీళ్లు పెద్ద వాగు నుండి వాటర్ సప్లయ్ అయేది అయితే గత ఎనిమిది నెలల క్రితం పెద్ద వాగు ప్రాజెక్టు వరదలు కారణంగా తెగిపోవడం జరిగిందని దాని వలన వాగు లో వాటర్ లేవల్ పడిపోయిందని పాయింట్ గంట మాత్రమే నీళ్ళు వస్తున్నాయి కాబట్టి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిసి,ముదు జాగ్రత్తగా రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి ఈరోజు రామవరం, జీడి గుంపు గ్రామాలలో బోర్లు దింపించడం జరిగింది అలాగే రాబోయే ఎండాకాలంలో నీటి కోసం నా పంచాయతీలో ప్రజలు ఇబ్బంది పడకుండా చూస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య,మండల కార్యవర్గ సభ్యులు మడివి కామయ్య వార్డు నెంబర్ బంధం అర్జున్ నాయకులు మడకం విజయ్ బంధం నాగేశ్వరావు మడకం వాసు తదితరులు ఉన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు నేటికీ 5 రోజు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మరియు రేణి కుంట్ల బిక్షపతి మాదిగ డిమాండ్ చేశారువర్గీకరణ చట్టం చేస్తామని ఒకవైపు చెప్తూ వర్గీకరణ లేకుండా పరీక్ష ఫలితాలు విడుదల చెయ్యడమంటే



మాదిగలను మోసం చెయ్యడమేనన్ని వారు ఆవేదన వ్యక్తం చేశారుఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగా ఫలితాలు, నియాకాలు నిలుపుదల చెప్పట్టాలని డిమాండ్ తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భీమదేవరపల్లి మండల్ ముల్కనూర్ అంబెద్కర్ కూడలి వద్ద నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. నేటికీ 5 రోజులు కావొస్తుంది అయినా కూడా తెలంగాణ ప్రభుత్వం ధోరణి మారలేదు ఇలానే కొనసాగుతూ మాత్రం రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని డిమాండ్ చేశారుఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణి కుంట్ల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు ఇతర ఉద్యోగ నియామకాల పరీక్ష ఫలితాలు విడుదల చేస్తూ మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆగస్టు 1 నాడు అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీం కోర్టు వర్గీకరణ ఇచ్చిన తీర్పును ఒకవైపు స్వాగతిస్తునే, వర్గీకరణ చట్టం అమలు తర్వాతే ప్రభుత్వ ఉద్యోగాలు నియామకాలు చేపడుతామని, అలాగే అదే సమయంలో పాత నోటిఫికేషన్లకు ఆర్డినెన్సు తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పి, అదే సమయంలో డా. షమిం అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేసి రిపోర్ట్ తెచ్చుకొని ఇంకా వర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలు విడుదల చెయ్యడమంటే ఈ రాష్ట్రంలో మాదిగలను లేకుండా చేసే కుట్రలు జరుగుతాయని తెలియచేయడం జరిగింది. అదేవిధంగా తెలంగాణలో 32 లక్షల మాదిగ సామాజిక వర్గం ఉన్నటువంటి మాదిగ సామాజిక వర్గానికి రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ దీక్షలో గాంధీనగర్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన తాళ్ల పెల్లి రాజయ్య,తాళ్ల పెల్లి ఐలయ్య,తాళ్ల పెల్లి కుమారస్వామి, తాళ్ల పెల్లి విద్య సాగర్,తాళ్ల పెల్లి రామానుజన్,తాళ్లపల్లి రాజు, తాళ్ల పెల్లి రాజయ్యచిన్న, తాళ్ల పెల్లి రవీందర్,మంద జెస్సి, తాళ్ల పెల్లి అరవింద్,ప్రతాప్, తూములకరుణాకర్,బహుజన నాయకులు తూముల స్వామి, తాళ్లపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## భీమారంలో విజయోత్సవంగా హెూలీ వేడుకలు సంగాల విక్టర్ బాబు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : వరంగల్ నగర పరిధిలోని 55వ డివిజన్ భీమారంలో బిఆర్ఎస్ అధ్యక్షులు అటికం రవీందర్ ఆధ్వర్యంలో డివిజన్ కార్యకర్తలతో కలిసి హ్యాపీ హెూలీ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది హెూలీ అంటే ఒకరిపై ఒకరు చల్లుకునే రంగులు కావు ప్రేమ అనురాగాలు ఆప్యాయతలు కలిగిన పన్నీటి రంగులు, హెూలీకా అనే రాక్షసిని సంహరించిన దినం, వసంత రుతువు ఆగమనంతో వచ్చు తొలి పండుగనే హెూలీ, ప్రతి సంవత్సరం పాల్గొనా మాసంలో పౌర్ణమి రోజున వచ్చేదే హెూలీ, ప్రకృతిలోని రంగులన్నీ కలిపి చేసే కోలాహలం ఈ హెూలీ, రాధాకృష్ణులతో మొదలైన రమనీయమైన రసమైన క్రీడా ఈ హెూలీ, కలకాలం చిరునవ్వులతో మీరు జీవితాంతం సంతోషంగా ఉండాలని ఆశిస్తూ హెూలీ పండుగనుప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని తెలియజేశారుఈకార్యక్రమంలో సంగాలవిక్టరీబాబు,చింతల లక్ష్మిన్,పోరెడ్డిశ్రీనివాసురెడ్డి,గుంజ సాయికుమార్,బేతేల్లి యాకయ్య,నాతిసమ్మయ్య,కొండపాలకల దేవరాజ్,చెట్లపెల్లి త్యాగరాజ్,దేశిని భరత్,బూర శ్రీధర్,బూర రామకృష్ణ,ఉప్పు ప్రభాకర్,ఉప్పు రమేష్,చింతల రవి,గడ్డం రమేష్,బూర నవీన్,కొడారి రాజు,జక్కుల శంతన్,గడ్డం భగత్,పల్లపు కిషన్,అటికం సుభాష్,అటికం శ్రవణ్,కొండేటి హరీష్,వెల్సాజు అభిషేక్,దేవరకొండరాజేష్మంగలిసూరయ్య,వేణు,సురేష్,శివ,కిరణ్, శివరాం తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం




ఆత్మకూర్ /అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత ఆత్మకూరు మండలం మండల శాఖ కార్యదర్శిల జనరల్ బాడీని నందిమల్ల పార్టీ ఆఫీసులో ఆశన్న అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ నిర్దేశించి కామ్రేడ్ సూర్యం మాట్లాడుతూ కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక కర్షక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది దేశంలో ప్రజల ఆకలిని తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతుంది పేదలు మరింత పేదలుగా మారి ధనవంతులు అత్యంత ధనవంతులుగా అధిక మొత్తంలో కోటీశ్వరుల సంఖ్య పెరుగుతుంది కేంద్ర ప్రభుత్వం మోడీ గారి ప్రభుత్వం అంబానీ ఆదానిలాంటి కార్పొరేటు యజమానులకు అనేక సౌకర్యాలను కల్పిస్తూ వాళ్ల ధనాన్ని ఇంకా పెంచుకోవడం కోసం అవకాశం కల్పిస్తూ వారి వ్యవస్థలను నడుపుకోవడం కోసం సబ్సిడీలను మోడీ ఇస్తున్నారు కార్పొరేట్ రంగాలను అభివృద్ధి పరుచుకోవడానికి ఎర్ర తివాచీలు బాటలు వేస్తున్నారు. అంతేగాక దేశంలో నిరుద్యోగం ఆకలి చావులు రైతాంగ ఉద్యమాలు కార్మిక ఉద్యమాలు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడం మన దేశాన్ని తాకట్టు పెట్టడంలో భాగమే రైల్వేలు విమానాలు ఓడరేవులు పోస్టల్ సింగరేణి బొగ్గు గనులు రహదారులు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడం అంటే కార్మిక వర్గానికి పని లేకుండా భద్రత లేకుండా దేశ సంపదను కాపాడుకోవడానికి వీలు లేకుండా మోడీ గారు వ్యవహరిస్తున్నారు దేశంలో కార్మికులు రైతులు పేద ప్రజలు ఆనందంగా ఉండాలంటే ప్రతి మనిషికి పని ఉండాలి పనికి భద్రత ఉండాలి విద్య ఆరోగ్యం వైద్యం కూడు గూడు ప్రధానమైనవిగా ఉండాలి వాటి ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలి వీటన్నింటినీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చినప్పటికీ ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా వీటన్నింటిని అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ నత్తనడకన కొనసాగుతుంది ఇచ్చిన గ్యారెంటీలలో కొన్నింటిని అమలకు కార్యాచరణ తీసుకున్నప్పటికీ పూర్తిగా వాటిని అమలు చేయడంలో చాలా చాలా జపం జరుగుతుంది ప్రధానంగా రైతుల రుణమాఫీ బోనా సామలు మహిళలకు 2500 రూపాయలు అందరికీ ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ అమలు కావడం లేదు రేవంత్ రెడ్డి గారు వీటి అమలు కోసం ఇంకా చొరవ తీసుకొని అపరిష్కృతంగా ఉన్న హామీలను అమలు చేయడం కోసం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి అనుమంతు జిల్లా నాయకులు ప్రసాదు డివిజన్ నాయకులు రాజు మండల కార్యదర్శి రాజన్న శాఖా కార్యదర్శులు ఆశన్న చింతలన్న సామేలు మసలమని ప్రేమ రత్నం వెంకటన్న వెంకటన్న రమేషు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కాలనీలో ఘనంగా హెూలీ వేడుకలు




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : పాల్గొనా మాసంలో పౌర్ణమి రోజున వచ్చేదే హెూలీ పండుగ ప్రకృతిలోని రంగులన్నీ కలిపి ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఆనందంతో కేరింతల మధ్య జరుపుకునేదే ఈ హెూలీ,ఈ పండుగ దినాన ప్రజలందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి ఆనందంతో జీవించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొక్క కుమార్, దేశిని శ్రీధర్, జనగాని శివకుమార్, మహేందర్, రాజు, ఈశ్వర్, మోహన్, మహేంద్ర రెడ్డి, మణిదీప్, జ్ఞానేశ్వర్, పెద్దలు, కిషోర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## దారి కాశారు... దాడి చేశారు..
## బిజెపి మండల అధ్యక్షుడు పై యువకుల దాడి
## గ్రామంలో అంతర్గత విభేదాలతో హత్యాయత్నం




రేపల్లె ( జనం రిపోర్టర్ ) : గ్రామంలో ఇరు కుటుంబాల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాల నేపథ్యంలో ఓ యువకుడు పై దాడి చేసి గాయపరిచిన ఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు నియోజకవర్గంలోని నగరం మండలం బోర మాదిగ పల్లి గ్రామానికి చెందిన జుజ్జువరపు సురేష్ అనే యువకుడు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అదే గ్రామానికి చెందిన చందోలు వీరయ్య తన భార్య అయిన మౌనిక కు, అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్ గా పెట్టించాడు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్వీపర్ పోస్టు నుండి మౌనికను తొలగించి సురేష్ తల్లి అయిన సుశీలను నియమించారు. ఈ నేపథ్యంలో ఇరు కుటుంబాల మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి. అప్పటినుండి తరచుగా ఇరు కుటుంబాల మధ్య చిన్న చిన్న వివాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 13వ తేదీ సాయంత్రం ఇరు కుటుంబాల మధ్య వాగ్వాదం జరిగింది. ఇది మనసులో పెట్టుకున్న చందోలు వీరయ్య, బంగారు రాజు నన్నెపాగ ఉదయ్ కిరణ్, మరో ముగ్గురు వ్యక్తుల సాయంతో దారి కాసి, ఇంటికి వస్తున్న జుజ్జువరపు సురేష్ పై విశక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. దాడి చేయడానికి వచ్చిన ముగ్గురు యువకులు మంకీ క్యాప్ ను ధరించి ఉన్నారని బాధితుడు తెలిపారు. సురేష్ ని కొడుతున్న క్రమంలో గ్రామస్తులు పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రావడంతో నిందితులు పారిపోయారని తెలిపారు. దాడిలో సురేష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.దాడిని ఖండించిన బిజెపి నాయకులు : బిజెపి నగరం మండల అధ్యక్షుడు జుజ్జువరపు సురేష్ పై దాడి అమానుషమని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బేతపూడి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్ దారి కాశి చంపాలనే ఉద్దేశంతో చందోలు వీరయ్య, బంగార్రాజ, ఉదయ్ కుమార్ ముసుగులు వేసుకున్న ముగ్గురు వ్యక్తులు ఇనుప రాడ్లు కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేశారని చెప్పారు. నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎన్ని సాంబశివరావు తదితరులు ఉన్నారు.

# మహిళల భద్రతకు రక్షణ కవచం “శక్తి యాప్”

ప్రతీ ఒక్క మహిళ తమ ఫోన్లో “శక్తి యాప్” నిక్షిప్తం చేసుకోవాలి.

ఆపదలో ఉన్న మహిళలు తక్షణ పోలీస్ సహాయం కోసం ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేస్తే చాలు

మీరు వున్న ప్రదేశానికి క్షణాల్లో పోలీసులు చేరుకుంటారు.






జిల్లా ఎస్పీ తుషార్ డూడి ( జనం రిపోర్టర్ ) : బాపట్ల జిల్లా:- మహిళల భద్రతకు రక్షణ కవచం లాంటిది “శక్తి యాప్” అని బాపట్ల జిల్లా ఎస్పీ డూడి ఐపీఎస్ తెలిపారు. “శక్తి యాప్” మహిళలకు ఏవిధంగా ఉపయోగపడుతుందో, వినియోగించుకునే విధానం గురించి వివరిస్తూ శుక్రవారం జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికల భద్రత కొరకు “శక్తి యాప్” ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, ఇతర హింసాత్మక ఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ ఒక్క మహిళ, విద్యార్థినిలు వారి యొక్క ఫోన్ లలో “శక్తి యాప్” ను నిక్షిప్తం చేసుకోవాలని సూచించారు. యాప్ ను వినియోగించుకొని ఆపద సమయంలో పోలీసుల తక్షణ సహాయం, సహకారం పొందవచ్చునన్నారు.ఆపదలో ఉన్న మహిళలు యాప్ లో వున్న ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు డయల్ 112 నెంబరుకు చేరుతుందన్నారు. తద్వారా వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. “శక్తి యాప్” ను ఫోన్లో నిక్షిప్తం, ఉపయోగించే విధానం.ముందుగా ఫోన్లో ఉన్న గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ’ ను డౌన్లోడ్ చేసుకోవాలి. మీ వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలి. ఓ.టి.పి. తో ఫోన్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలి.అత్యవసర సమయంలో సంప్రదించవలసిన నెంబర్లను జోడించాలి. ఏదైనా ప్రమాదం జరిగితే, యాప్ ఓపెన్ చేసి %బూూ% బటన్ పై ప్రెస్ చేస్తే, మీరు వున్న ప్రదేశాన్ని గుర్తించి పోలీసులు తక్షణమే స్పందిస్తారు. నైట్ షెల్టర్లు వివరాలు అందుబాటులో ఉంటాయి, జిల్లా కేంద్రంగా సఖీ ఒన్ స్టాప్ సెంటర్ వివరాలు అందుబాటులో వుంటాయి.

### శక్తి యాప్ యొక్క ముఖ్య ప్రయోజనాలు:

.అత్యవసర సహాయం - మహిళలు ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు, ఈ యాప్ ద్వారా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వవచ్చు.ఒక క్లిక్ అలర్ట్ - ఒక్క క్లిక్ నొక్కితే పోలీసులకు, కుటుంబసభ్యులకు, (లేదా) స్నేహితులకు అప్రమత్తమైన సందేశం వెళ్ళిపోతుంది.జియో - లోకేషన్ ట్రాకింగ్ - అత్యవసర పరిస్థితుల్లో, పోలీస్ కంట్రోల్ రూమ్ మహిళ ఉన్న ప్రదేశాన్ని తక్షణమే గుర్తించి సహాయం అందించగలదు..నేరం నివేదిక - వేధింపు, లైంగిక దాడి, ఎవరైనా శారీరకంగా హాని కలిగించినప్పుడు, మహిళలు ఈ యాప్ ద్వారా నేర సమాచారాన్ని అధికారులకు తెలియజేయవచ్చు..సమాచార అవగాహన - మహిళా హక్కులు, రక్షణ చట్టాలు, మరియు ప్రభుత్వ నిబంధనల గురించి పూర్తి వివరాలు పొందవచ్చు. ప్రత్యక్ష పోలీస్ సహాయం - సమీపంలోని పోలీస్ స్టేషన్ సమాచారం, హెల్ప్ లైన్ నంబర్లను యాప్ లో పొందుపరిచారు.బాపట్ల జిల్లాలో శక్తి బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఒక్కొక్క బృందంలో 6 గురు సభ్యులు ఉంటారన్నారు. ప్రతి బృందానికి ఒక ఎస్సై ఇన్చార్జిగా ఉంటారన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలోని రేపల్లె, చీరాల, బాపట్ల సబ్ డివిజన్ ల పరిధిలో మూడు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మహిళలు, బాలికలు, విద్యార్థినులు, ఉద్యోగినులు, గృహిణులు అత్యవసర పరిస్థితుల్లో రక్షణ అవసరమైన వారు “శక్తి యాప్” వినియోగించుకొని శక్తి బృందాల ద్వారా మరింత భద్రత పొందవచ్చునన్నారు. మహిళలు, చిన్నారులు తమకు ఎదురయ్యే వివిధ పిర్యాదులు, ఇబ్బందుల పై పోలీసు వారి సహాయం కొరకు “శక్తి యాప్” వినియోగించుకోవాలన్నారు. దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు వేగవంతంగా సమాచారం చేరడంతో పోలీసు సిబ్బంది తక్షణం స్పందించి శర వేగవంతంగా సంఘటన స్థలానికి చేరుకొని కావలసిన సహాయం, సహకారం అందిస్తారన్నారు. కావున జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ, విద్యార్థినిలు, బాలికలు, ఉద్యోగినులు, గృహిణులు తమ యొక్క ఫోన్ లలో “శక్తి యాప్” ను నిక్షిప్తం(డౌన్లోడ్) చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర మూడవ శనివారం అమలు చేయాలి....



రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా ప్రతి మూడవ శనివారము ప్రతి గ్రామపంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర నిర్వహించబడుతుంది అని ఎంపీడీవో నర నాగలక్ష్మి తెలియజేశారు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీకి నోడల్ అధికారిని నియమించడం జరిగింది. నోడల్ అధికారులు అందరూ మీ గ్రామపంచాయతీలో ఈ మార్చి నెల ఈవెంట్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రమోట్ రి యుజబుల్ కు సంబంధించి మీ ప్రజా ప్రతినిధులందరికీ తెలియజేసి స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర యాప్ డౌన్లోడ్ చేసుకుని మహిళలు విద్యార్థులు ప్రజల భాగస్వామ్యంతో గ్రామపంచాయతీలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఈవెంట్ కు సంబంధించిన ప్రాధాన్యత కార్యక్రమం చేపట్టి ర్యాలీలు నిర్వహించి మానవహారం ,ప్రతిజ్ఞ చేయించి గృహస్థుల దగ్గర నుండి తడి చెత్త పొడి చెత్త విడివిడిగా తీసుకుని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ వద్ద కు తరలించి ప్రాసెసింగ్ చేయవలెను, షాపు యజమానులతోటి ప్లాస్టిక్ కవర్లు అమ్మవద్దని, రీ యూజబుల్ కవర్లు వినియోగించమని యజమానులకు తెలియజేయవలెను ప్లాస్టిక్ నిర్మూలించి, ప్లాస్టిక్ రహిత పంచాయితీగా మన పంచాయతీలను తీర్చిదిద్దవలెను అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర చేపట్టి విజయవంతం చేయవలసినదిగా కోరడమైనది

## ఆసిల్ పాటలు వేలం వాయిదా

రేపల్లె (జనం రిపోర్టర్) :రేపల్లె పురపాలక సంఘమునకు సంబంధించి 2025 ౨2026 సంవత్సరాలకు సంబంధించి కూరగాయల మార్కెట్ రోడ్డు మార్జిన్ కబేల మరియు విక్టోరియా సత్రం కింద ఉన్నాం మూడు పొలాలు మార్కెట్ కాశీలు మొదలైన గుర్తు ఇచ్చుటకు గాను 17 మార్చి 2025 పురపాలక సంఘ కార్యాలయం నందు బహిరంగ వేలం నిర్వహించుటకు పురపాలక పరమైన కారణాల వలన ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు ఆదేశాల మేరకు వాయిదా వేయడం జరిగింది అని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు తెలియజేశారు బహిరంగ వేలం ఎప్పుడు నిర్వహించేది బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని కమిషనర్ తెలియజేశారు

## రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా హెూలీ సంబరాలు....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం: మార్చ్ 14.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హెూలీ పండుగను పురస్కరించుకొని, రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కి రంగులు పూయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ అధికారులు,సిబ్బందికి రంగులు పూసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ వేళ అధికారులు సిబ్బంది పరస్పరం రంగులు పూసుకోవడంతో పాటు, బ్యాండ్ వాయిద్యాలతో పోలీస్ కమిషనర్, అధికారులు, సిబ్బంది, అందరు ఆనందం తో నృత్యాలు చేశారు. అనంతరం,ఈ




సంబరాల్లో పాల్గొన్న చిన్న పిల్లలకు పోలీస్ కమిషనర్ మిఠాయిలను అందజేసారు. ఈ హెూలీ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషాలు, వెల్లువిరియాలని, ఈహెూలీ పండుగ మీ జీవితాలను రంగులమయం చేయాలని తెలిపారు. ఈ వేడుకల్లో మంచిర్యాల డిసిప్ ఎ.బాస్కర్ , అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోద్వారిఖని ఎసిపి ఎం.రమేష్ , ట్రాఫిక్ ఎసిపి నర్శింహులు, టాస్క్ ఫోర్సు ఎసిపి మల్ల రెడ్డి , ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, సిసి హరీష్ , ఎస్.ఐ, ఆర్ ఎస్ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని 37 మంది బాధితులకు సీఎం సహాయ నిధి సుమారు రూ.53 లక్షల 30 వేల 633 రూపాయలు

చెక్కులు పంపిణీ చేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి

పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం మాది : తంగిరాల సౌమ్య




ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(జనం రిపోర్టర్) : రాజకీయాలకు అతీ తంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం తమదని స్థానిక ఎమ్మెల్యే, ఏపీ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో శనివారం నందిగామ నియోజకవర్గంలోని 37 మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.53 లక్షల 30 వేల 633 రూపాయల చెక్కులను ఎమ్మె ల్యే అందజేశారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... వైద్య పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకొనే వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. పార్టీలకతీతంగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమి నేతలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ పట్టణంలో 120 మైక్రాన్స్ గల ప్లాస్టిక్ వాడకం మాత్రమే ఉపయోగించాలి

వర్తక వ్యాపారస్తులుకు మార్చి 15 న బాబు జగజీవన్ హాల్లో అవగాహన సదస్సు

: మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణబాబు



జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ(జనం రిపోర్టర్) ::స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్లో భాగంగా ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. ఇందులో భాగంగా నందిగామ పట్టణంలో వర్తక వ్యాపారాలతో మార్చి 15వ తారీకు ఉదయం 11 గంటలకు పాత బస్టాండ్ బాబు జగజీవన్ రామ్ భవన్ లో 120 మైక్రాన్స్ గల ప్లాస్టిక్ వాడకం మాత్రమే వినియోగించు అను అంశంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు పట్టణంలో హెూటల్ యజమానులు, టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్స్ టీ స్టాల్స్, కూరగాయల వ్యాపారస్తులు, మరియు వర్తక వ్యాపారస్తులందరూ తప్పకుండా హాజరు కావాల్సిందిగా కోరారు.

# ప్రైవేట్ టీచర్ పై కత్తితో దాడి



రేపల్లె , జనం రిపోర్టర్ :సరదాగా మాట్లాడుకున్న మాటలను సీరియస్ గా తీసుకున్న ఓ జులాయి, ప్రైవేట్ స్కూల్ టీచర్ పై కత్తితో దాడి చేసిన ఘటన మండలంలోని జంగాలపాలెంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు కొమరబత్తుని శ్యాం కుమార్, అతని సోదరుడు శ్రీనివాసరావు ప్రైవేట్ స్కూల్ టీచర్లు పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన కనపర్తి నాగేంద్రబాబు గ్రామంలో ఆడపిల్లలకు సంబంధించి పలువురుతో విభేదాలు కలిగి ఉన్నాడు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఓ వ్యక్తి మరణించడంతో అతని సమాధి కార్యక్రమం చేసేందుకు గ్రామస్తులంతా బరియల్ గ్రౌండ్ చేరుకున్నారు. అక్కడ గ్రామ పెద్దగా వ్యవహరిస్తున్న కొమరాబత్తుని శ్రీనివాసరావు మృతుడికి మద్యం తాగే అలవాటు ఉందని ఒక బాటిల్ మూత తీసి సమాధిలో పెట్టాలని సరదాగా మాట్లాడాడు. మద్యం తాగి ఉన్న నాగేంద్రబాబు కలుగజేసుకొని మూత తీసి పెడితే ఎవడు తాగుతాడని ప్రశ్నించాడు. ఇలా సరదాగా జరిగిన సంభాషణ ను దృష్టిలో పెట్టుకొని గ్రామంలోనికి వచ్చిన నాగేంద్రబాబు, శ్యాం కుమార్, శ్రీనివాసరావుల ఇంటి సమీపానికి ట్రాక్టర్ తో వచ్చి హల్చల్ చేశాడు. తాగి ట్రాక్టర్ ను మితిమీరిన వేగంతో తిప్పడంతో ఓ గ్రామస్థుడు గాయపడ్డాడు. గమనించిన నాగేంద్రబాబు బంధువులు ట్రాక్టర్ తాళాలు తీసుకొని నిలువరించారు. దీంతో కోపద్రిక్తుడైన నాగేంద్రబాబు తన వెంట తెచ్చుకున్న కత్తితో పక్కనే ఉన్న ప్రైవేట్ టీచర్ శ్యాం కుమార్ పై దాడి చేశాడు, కత్తి గాయంతో పడిపోయిన శ్యాం కుమార్ పై మరో వేటు వేసేందుకు కత్తిని ఎత్తగా గమనించిన నాగేంద్రబాబు తల్లి అడ్డుకొని అతనిని పక్కకి లాగివేసింది. దీంతో శ్యాం కుమార్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. క్షతగాత్రుడు శ్యాం కుమార్ ను ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాలువలో పడి విద్యార్థి మృతి



పెదకాకాని (జనం రిపోర్టర్) : కాలువలో పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నంబూరు గ్రామంలో జరిగింది అంబేద్కర్ నగర్ కు చెందిన దాసరి జాషువా 12 శుక్రవారం సెలవు దినం కావడంతో తన తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటూ పక్కనే ఉన్న గుంటూరు ఛానల్ కి వెళ్ళాడు సరదాగా నీటిలోకి దిగడంతో కాలుజారి కాలువలోకి పడిపోయాడు తనతో ఆడుకునే చిన్నారులు స్థానికులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చేసరికి బాలుడు తుదిశ్వాస విడిచాడు బాలుడు మృతి పట్ల గ్రామ ప్రజలు తీవ్ర విషాదం వ్యక్తం చేశారు

# వెలుగుల కాంతుల్లో వెంకటేశ్వర ఆలయం ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు భగవంతుని సేవకు అందరూ ఆహ్వానితులే



రామడుగు, (జనం రిపోర్టర్) :రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయం నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ....ఈ బ్రాహ్మోత్సవాలుశ్రీ హరి రోటి గూడెం వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రారంభమై ఈనెల 16 ఆదివారం రోజున స్వామి వారి కల్యాణోత్సవం,17న హోమ గుండాలు,18న రథోత్సవ కార్యక్రమాలతో ముగుస్తాయని తెలిపారు.కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలనరని వారు కోరారు.

# సభ ఏర్పాట్లను పరిశీలించిన హరీష్ రావు



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) : వరంగల్ జిల్లాలో ఏప్రిల్ 27 న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాటు స్థలాన్ని దేవన్న పేట వద్ద పరిశీలించిన మాజీ మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, చల్ల ధర్మారెడ్డి సహా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,బి ఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ నాయకులు. తదితరులు ఉన్నారు

# జగనన్న కాలనీలోని సమస్యల పరిశోధించాలి




రేపల్లె (జనం రిపోర్టర్) : జగనన్న కాలనీలో సమస్యలు కోకలాలు...పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు... సిపిఎం ప్రజా చైతన్యయాత్రలో స్థానిక సమస్యలు మొర పెట్టుకున్నా జగనన్న కాలనీవాసులులి... స్థానిక సమస్యలు తెలుసుకోవడానికి సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా జగనన్న కాలనీలో ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలు తెలుసుకున్న సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సి హెచ్.మణిలాల్ మాట్లాడుతూలి గత ప్రభుత్వం అన్ని విధాలా కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని భరోసా ఇవ్వటంతో లక్షలాది రూపాయలు అప్పులు చేసి ఇల్లు కట్టుకోవడం జరిగింది,కానీ కాలనీలో ప్రజలా నివాస సదుపాయాల గురించి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీసం పట్టించుకున్నాం పరిస్థితి లేదు,అసలు రోడ్లు,డ్రైనేజీ సదుపాయాలు లేవు,వీధిలైట్లు వెలగవు,సా 6గంటలు దాటితే దోమలు విలయతాండవం,జగనన్న కాలనీలో రోడ్లు వేయకపోతే నివాసాలు ఉండలేని పరిస్థితిని వాపోతున్నారు,కాలనీలో ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ మరియు సచివాలయాల వద్ద ఆందోళన చేపడుతామని ఇక్కడ ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న ప్రజలు వైసిపి ఒక్క పార్టీకి చెందిన వాళ్లు కాదు,పట్టణంలో అందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చే దానిలో భాగంగా అన్ని వర్గాల వారికి జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు ఇచ్చారు,కానీ వైసీపీ,టిడిపి అధికారంలో ఉన్నారనే దానితో ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించకపోవడం ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు,మున్సిపల్ అధికారులకు సమంజసం కాదని వెంటనే జగనన్న కాలనీ అని అన్ని విధాల అభివృద్ధికి పూనుకోవాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కే.ఆశీర్వాదం, దూ

# ముఫ్తి హలీం ఈసాలే సవాబ్ నిమిత్తం భారీ ఇఫ్తార్ విందు



ఎన్టీఆర్ జిల్లా,నందిగామ,(జనం రిపోర్టర్) : పట్టణంలోని జామ (పెద్ద)మస్జిద్ నందు ప్రముఖ మత గురువులు ముఫ్తి హలీం ఈసాలే సవాబ్ నిమిత్తం భారీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక మత గురువులు మాట్లాడుతూ ముఫ్తి హలీం సూచనలు,సలహాలు, బోధనలు మనందరికీ ఆదర్శనమని, ఆయన బాటలో మనమందరం నడవాలని అన్నారు. రంజాన్ మాసం సమాజంలోని భక్తి



,భావం, పవిత్రత, సేవా సంప్రదాయం , కట్టుబాట్లకు నిదర్శనం ఇదాయిత్ అంటే ముస్లిం సోదరులు తనతోపాటు పేదవారికి సహాయం చేయాలని ఇస్లాం చెప్పిన ప్రకారం మనందరం ఒకరికొకరు చేదోడు వాదోడులుగా ఉండాలన్నారు. శుక్రవారం సాయంత్రం మగ్రిబ్ నవాజ్ అనంతరం భారీ లంగర్(ఇఫ్తార్) ఏర్పాటుచేసి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత గురువులు సయ్యద్ సలిముద్దీన్ ఖలీఫా యే ముఫ్తి అబ్దుల్ హాలీమ్ సాహెబ్ రజ్వీ, సాధిక్ రజా, ఎండి ఆరిఫ్ రజా, పెద్ద మస్జిద్ ముత్తవల్లి మహమ్మద్ ఖాజా మొహిద్దిన్,ముస్లిం మత పెద్దలు సీటీవో బాబు,కరీముల్ల,ఇబ్రహీం ఖాన్ , ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కెనాల్ పై అక్రమ కట్టడాలు చోద్యం చూస్తున్న అధికారులు





హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :హసన్ పర్తి మండలంలోని ఎయిర్టెల్ కంపెనీవారు చింతగట్టు గ్రామంలో విచ్చలవిడిగా హద్దు అదుపు లేకుండా రోడ్లను బ్రిడ్జిలను డ్యామేజ్ చేస్తున్నారు కానీ మున్సిపాలిటీ అధికారులు మరియు కాకతీయ కెనాల్ డిపార్ట్మెంట్ అధికారులు చింతగట్టు సుభాష్ నగర్ కాలనీ కాకతీయ కెనాల్ కాల్వ బ్రిడ్జి పైన అక్రమంగా నిర్మాణ పనులుచేస్తున్నారు కనుక అక్రమంగా కట్టడాలు కడుతున్న వారిపై మున్సిపాలిటీ అధికారులు స్పందించి వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక వాసులు తెలియజేస్తున్నారు అదేవిధంగా సిపిఎం పార్టీ హసన్ పర్తి.మండల కమిటీ సభ్యులు పుల్లఅశోక్ ఎయిర్టెల్ సైడ్ ఇంచార్జ్ ని పలుమార్లు కలిసి విషయాన్ని వివరించిన స్పందించడం లేదు దీనిపైన మున్సిపాలిటీ అధికారులు కూడా స్పందించలేదని ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు, మరియు కెనాల్ డిపార్ట్మెంట్ వారు స్పందించి వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు

# ఐదవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : ఈరోజు హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు ఐదవ రోజు చేపట్టడం జరిగింది, మహాజన సోషలిస్ట్ పార్టీ ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ పురస్కార్ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలుకై ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయమేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడు జడ్జిమెంట్ నేను స్వాగతిస్తున్నానని దీనిని అమలు చేసి దేశములోనే మొదటి ముఖ్యమంత్రిగా అవుతానని మాట ఇవ్వడం జరిగిందన్నారు అవసరమైతే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తెచ్చి ఉద్యోగ నియమకాలు భర్తీ చేస్తానని చెప్పి మాట్లాడడం జరిగింది కానీ కొంతమంది స్వార్థపరులైన మాల సోదరులకు ఎమ్మెల్యేలకు తలోగ్గి మాదిగ మాదిగ ఉపకులాలకు ఇచ్చిన మాట తప్పి అంతేకాకుండా ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీం అత్తర్ చే,కమిషన్ల పేరు మీద కాలయాపన చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గత ఆరు నెలల నుండి మాదిగలను మాదిగ ఉపకులాలను మోసం చేస్తూ ముఖ్యమంత్రి డీఎస్సీ నియామకాల లో మాదిగలకు అన్యాయం చేసి నిన్నగాక మొన్న గ్రూప్1 రిజల్ట్ ను విడుదల చేయడం జరిగింది ఇప్పటికైనా గ్రూప్2, గ్రూప్ 3 రిజల్ట్ నిలిపివేయాలని అంతేకాకుండా ఓయూలో శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులను పోలీసుల చేత దౌర్జన్యంగా అరెస్టు చేసి అరెస్టు చేసినటువంటి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన చేస్తున్నాడని అన్నారు ఇకనైనా మాదిగ మాదిగ ఉపకులాలకు ఇచ్చిన మాట నిలుపుకొని మావాటా మాకు 11% ఇవ్వాలని ఏబిసిడిలుగా క్యాటగిరేషన్ చేయాలని లేకుంటే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని మాదిగల ఆగ్రహానికి గురిగాక తప్పదని స్థానిక సంస్థల ఎన్నికలలో మాదిగలు మాదిగ ఉప కులాలు నీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తారని భూస్థాపితం చేస్తారని అన్నారు పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ,తాళ్ల సంపత్ మాదిగ పుల్ల నరేష్ మట్టెడ సురేందర్, జన్ను సంతోష్ మాదిగ,మేకల సిద్ధార్థ మాదిగ, బండారి సాగర్ నాయుడు తదితరులు ఉన్నారు

# ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వెళ్లే స్వామి వారి రథాన్ని తాడు లాగి ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : శ్రీ శ్రీ శ్రీ ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా హాసన్పర్తి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు నుంచి



ఎర్రగట్టుగుట్ట బ్రహ్మోత్సవాలకు వెళ్లే స్వామివారి రథాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఅనంతరం ఎమ్మెల్యే ఎర్రగట్టు గుట్ట దేవస్థానం ధర్మకర్తలను శాలువాతో సత్కరించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పలు సూచనలు సలహాలు చేశారుఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ గున్నమ్మ పేరంటాలు తీర్థ మహోత్సవం ::



చినరావుపల్లి(జనం రిపోర్టర్) : గ్రామం నందు ఈరోజు వైభవంగా శ్రీ గున్నమ్మ పేరంటాలు తీర్థ మహోత్సవం ఘనంగా భూసాల సింహాచలం మాస్టర్ కుమారుడు భూసాల రామకృష్ణ దంపతులు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈరోజు తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ గున్నమ్మ పేరంటాలు తల్లిని దర్శించుకున్నారు, అలాగే ఈ సందర్భంగా ఎస్.కోట



నియోజకవర్గస్థాయి గుర్రపు పోటీలు ఉత్సాహంగా వారు నిర్వహించారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీలు ఆద్యంతము ఉల్లాసంగా సాగాయి. మొదటి బహుమతి 15వెలు అలమండ శ్రీను రాజు, 2 బహుమతి 12వెలు గవరవరం వాసు, 3 బహుమతి 10వెలు హనుమంతరావు, 4 బహుమతి 8వెలు భూసాల రామకృష్ణ, 5బహుమతి 6వెలు, 6 బహుమతి 4వెలుఅందించారు. అనంతరం బాలు రైడర్స్ డాన్స్ బేబీ డాన్స్ నిర్వహించారు,

# చీనీతోటకు నిప్పు పెట్టిన దుండుగులు... కాపుకు వచ్చిన చీనీ తోట దగ్ధం





శింగనమల మండలం (జనం రిపోర్టర్) :ఎస్సీ కాలనీకి చెందిన పర్లగొల్ల (ఎట్టి) ముత్యాలప్పకు చెందిన చీనీ తోటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు.దీంతో 4.5 ఎకరాలలో చీనీతోటలోని దాదాపు 80 చీనీ చెట్లకు పైగా కాలిపోయాయి.చెట్లతో పాటు డ్రిప్ పరికరాలు పైపులు కాలి బూడిదయ్యాయి.గత 5 సంవత్సరంల నుండి కన్నబిడ్డల వలే సంరక్షించుకుంటే ఇలా నష్టం జరిగిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపు 3లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని కాపుకు వచ్చిన చీనీ చెట్లు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతు ముత్యాలప్ప మాట్లాడుతూ తమతోటకు నిప్పు పెట్టడంతో తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులకు,ప్రభుత్వానికి విన్నవించారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన


## శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై గవర్నర్‌కు ఫిర్యాదు



అమరావతి : రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోందని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. ముఖ్యమంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై వైసిపి బృందం తరుపున గవర్నర్‌కు అబ్దుల్ నజీర్‌కు గురువారం ఆయన వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాజ్‌భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం సమాజంలో వివక్షను పెంచేవిగా ఉన్నాయని, వాటిపై గరవ్నర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించామని ఆయన తెలిపారు. సిఎం వ్యాఖ్యలపై తక్షణం జోక్యం చేసుకోవాలనీ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇటీవల గంగాధర నెల్లూరులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ అన్ని పనులూ తెలుగుదేశం వారికే చేయాలని, వైసిపి వారికి ఏ పనీ ఏయకూడదని అలా చేస్తే పాముకు పాలుపోసినట్లేఅని చేసిన తీవ్ర వ్యాఖ్యలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సమయం లో అందరికీ న్యాయం చేస్తానని చెబుతారని, దానికి విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరామని బొత్స వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందుకునే లబ్దిదారులకు పార్టీలు ఉండవని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా వాటిని అందించాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ రాజకీయ నాయకుడూ చంద్రబాబులా మాట్లాడలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ మేలు చేయాలన్నదే ప్రతి రాజకీయ పార్టీ సిద్ధాంతంగా ఉండాలని అన్నారు. సామాన్యుల అవసరాలకు రాజకీయ రంగు పులమడం మంచిది కాదని అన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరుపున పోరాడుతామని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులు, జర్నలిస్టులపైనా తప్పుడు కేసులు పెడుతున్నారని వివరించారు. ఈ విషయాన్ని కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. గవర్నర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేరుగు నాగార్జున, విడదల రజనీ, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు ఉన్నారు.ు

# దౌత్య పరిష్కారం అవసరం !



బీజింగ్ : ఇరాన్ అణు సమస్యకు దౌత్య పరిష్కారం అవసరమని చైనా పేర్కొంది. ఇరాన్ అణు కార్యక్రమంపై బీజింగ్‌లో శుక్రవారం జరగనున్న త్రైపాక్షిక చర్చలకు చైనా ఆతిథ్యమిస్తోంది. ఈ సమావేశంలో ఇరాన్, రష్యా దౌత్యవేత్తలు పాల్గననున్నారు. ఇరాన్ అణు సమస్యను మరింత పెచ్చరిల్లకుండా నివారించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో, అన్ని పక్షాలు ప్రశాంతతను, సంయమనాన్ని పాటించాలి. లేదా మరింత ఘర్షణల దిశగా జారిపోతామని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ పత్రికా సమావేశంలో వ్యాఖ్యానించారు. అణు అంశానికి సంబంధించి తలెత్తిన పరిణామాలపై సమావేశం దృష్టి సారిస్తుందని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. చర్చలు సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించడానికి గానూ సమాచార మార్పిడిని, సమన్వయాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ చర్చలు ఉద్దేశించబడ్డాయని చైనా పేర్కొంది. పరస్పర విశ్వాసాన్ని పెంచుకుంటూ, అపోహలను తోసిపుచ్చుతూ అన్ని పక్షాలు కలిసికట్టుగా, నిజాయితీగా కృషి చేయగలవని చైనా ఆశిస్తోందని మావో చెప్పారు. జనవరిలో ట్రంప్ అధికారం చేపట్టిన నాటి నుండి ఇరాన్‌తో కొత్త అణు ఒప్పందానికి కుదుర్చుకోవాలని భావిస్తున్నారు. లేదా ఆంక్షలను మళ్ళీ విధిస్తామని గరిష్టంగా ఒత్తిడి తీసుకురావడానికి ్రపయత్నిస్తున్నారు. కాగా ఆంక్షలు అమల్లో వున్నంత వరకు ప్రత్యక్ష చర్చలకు తావే లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. తమ దేశం ఎవరికీ తలవంచదని అధ్యక్షుడు మసూద్ పెజెషికాన్ స్పష్టం చేశారు.

# మద్యం దిగుమతులపై 200 శాతం పన్ను

## ఈయూకు ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్ : షాంపైన్, వైన్ సహా అన్ని రకాల మద్యం దిగుమతులపై 200 శాతం పన్ను విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫ్రాన్స్, ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలను హెచ్చరించారు. అమెరికా విస్కీపై యూరోపియన్ యూనియన్ 50 శాతం సుంకాన్ని విధిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ హెచ్చరికలు చేశారు. 'యూరోపియన్ యూనియన్ అధికారులు ప్రపంచంలోనే అత్యంత శత్రువులుగా వ్యవహరిస్తూ అవమానకరంగా పన్నులు వేస్తున్నారు. అమెరికాను దెబ్బతీయడమే వారి ఏకైక లక్ష్యం. విస్కీపై యాభై శాతం సుంకాన్ని వసూలు చేస్తున్నారు. దీనిని తక్షణమే తొలగించకపోతే మేము కూడా ఫ్రాన్స్, ఇతర యూరోపియన్ యూనియన్ దేశాల నుండి వస్తున్న అన్ని రకాల వైన్స్, షాంపైన్లు, ఆల్కహాల్ ఉత్పత్తులపై త్వరలోనే 200 శాతం సుంకం వేస్తాం. ఇది అమెరికా వైన్-షాంపైన్ వ్యాపారానికి ఎంతో మంచిది' అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ పెట్టారు. కాగా అమెరికా నుండి దొంగిలించిన సంపదను తిరిగి స్వాధీనం చేసుకుంటామంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై యూరప్, కెనడా తీవ్ర స్థాయిలో స్పందించాయి. ఒకవేళ అమెరికా 28 బిలియన్ డాలర్ల విలువ కలిగిన సుంకాలు విధిస్తే మేము కూడా అదే స్థాయిలో వసూలు చేస్తామని యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడు వాన్ డర్ లేయాన్ స్పష్టం చేశారు. కేవలం స్టీల్, అల్యూమినియం ఉత్పత్తుల పైనే కాకుండా వస్త్రాలు, గృహోపకరణాలు, వ్యవసాయ వస్తువులపై కూడా ఏప్రిల్ 1 నుండి పన్నులు ఉంటాయని అసోసియేట్ ప్రెస్ తెలిపింది.

# కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదు: చామల


హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అయితే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ.. బిఆర్ఎస్ నేతలు నిరసనలు చేస్తున్నారు. తాజాగా ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ స్పందించారు. గతంలో బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బిఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పతనావస్థలో ప్రజాస్వేచ్ఛ




తన ఇస్లాం వ్యతిరేకతను తెలపడానికి ఇరాకీ వలసజీవి సల్వాన్ మోమికాను భావప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూ స్వీడన్ పోలీసులు 2023లో అనుమతించారు. అతను స్వీడన్ సెంట్రల్ మసీదు బయట ఖురాన్‌ను కాల్చాడు. 29 జనవరి, 2025న మోమికాను రాజధాని స్టాక్‌హోంలో చంపారు. ఈ హత్యలో విదేశీ ప్రభావం ఉండచ్చని ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ అన్నారు. ఉప ప్రధాని ఎబ్బా బుష్ ఈ హత్యను ఖండించారు. ఇది మా పారదర్శక ప్రజాస్వామ్యానికి ముప్పన్నారు. నిందితులను అరెస్టుచేశారు. ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో స్వీడన్ రాయబారి కార్యాలయం ముందు నిరసన తెలిపారు. స్వీడన్ రాయబారిని నగరం నుంచి బహిష్కరించారు. ఇది 1988లో 'సైతాను శ్లోకాలు' నవల రాసినందుకు కక్షతో సల్మాన్ రష్దీ పై 2022లో ఇరాన్ హత్యా ప్రయత్నం లాంటిది. స్వేచ్ఛావాద స్వీడన్ సమాజంలో భావప్రకటన స్వేచ్ఛలో భాగమైనా మతద్వేషం అపాయమని, దాన్ని హింసతో అరికట్టాలని భావించారు. ఖురాన్ దహన నేరానికి స్వీడన్ రాజ్యం శిక్షించే ముందు మోమికాను చంపారు. ఫిబ్రవరి 4 న మరో నిందితుడు సల్వాన్ నాజెమ్‌కు అప్పీల్ అవకాశంతో శిక్ష, 4 వేల క్రోనార్ల జరిమానా విధించారు. నిందితులు మతవిమర్శ పరిధి దాటారని కోర్టు వ్యాఖ్యానించింది. స్వీడన్ 20 వ శతాబ్దంలో మతనింద వ్యతిరేక చట్టాలను వదిలేసింది. కొన్నేళ్ళుగా స్కాండినేవియన్ దేశాల్లో మతోన్మాదం పెరిగింది. ప్రభుత్వాలు భావప్రకటన స్వేచ్ఛను నియంత్రించాయి. గతేడాది డెన్మార్క్ మతనింద నిరోధ చట్టాలను పునరుద్ధరించింది. స్వీడన్ మతవిద్వేష చట్టాలను అమలుచేస్తోంది. మత తాత్వికత, మత గ్రంథా లు, మత విమర్శలను అడ్డుకుంటోంది. ప్రపంచ మతవిద్వేష నియంత్రణ చట్టాలతో పోల్చితే స్వీడన్ శిక్షలు తక్కువ. ఇరాన్ లాంటి దేశాల్లో మత విమర్శకు మరణదండనే. ఇంగ్లండ్ నిఘాను పెంచింది. 1984 లో పెద్దన్న మిమ్ము గమనిస్తున్నాడని టివిలలో ప్రజలను హెచ్చరించింది. అంతర్జాల ఆగడాలపై తీవ్ర చర్యలతో 2024లో సామాజిక మాధ్యమాలను కట్టడి చేసింది. యుకె పౌరుడు మార్టిన్ ఫ్రాస్ట్ కూతురును పాలస్తీనాపై యుద్ధంలో ఇజ్రాయెల్ చంపింది. మోమికా హత్యకు నిరసనగా ఫ్రాస్ట్ ఖురాన్‌ను కాల్చాడు. అతనిపై ప్రభుత్వం విచారణ చేస్తోంది. మతవిద్వేష నియంత్రణ చట్టాలను ఇంగ్లండ్ 2008లో రద్దు చేసింది. ఖురాన్ ముస్లింల పవిత్ర గ్రంథం. దానిపై నీ ఇష్టా ప్రవర్తన వారికి తీవ్ర బాధను కలిగిస్తుంది. మనది సహనశీల దేశం. అయినా ఖురాన్ దహనాన్ని సహించదు అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. నాజీలు ఆర్యేతర మత సాహిత్య, చరిత్ర పుస్తకాలను కాల్చిన పక్షపాత ధోరణి ఖురాన్ ప్రతుల దగ్ధంలో కనిపిస్తుంది. నాజీలు కాల్చిన పుస్తకాలు, భవనాలు, తీసిన ప్రాణాలు యూదులవి. ఇస్లాం- ద్వేషంతో ఇస్లామేతరులు కాలుస్తున్న పుస్తకాలు వారివే. కూలుస్తున్న మసీదులు, చర్చిలు, కట్టడాలు దేశచారిత్రక సంపద. బైబిల్, గాంధీ, అంబేద్కర్ విగ్రహాల అపవిత్రం, సంఘ్ జాతీయ పతాకాన్ని అవమానించడం ఉన్మాదాలే. ఏ ప్రేరణతో చేసినా ఆక్షేపణలే. ఉదారవాద సమాజాలు అపచారాలను నేరమయం చెయ్యవు. ప్రతి ప్రత్యామ్నాయ చర్యా సంఘ్ మనోభావాలను 'నొప్పించినట్లు' ఇతరుల ప్రతి చర్యా కొందరి అవమానం. మత భక్తులకు సమాజ చర్యలు తమ నమ్మకాల, గ్రంథాల, మతచిహ్నాల భంగాలు. మతచర్యలు నాస్తికులకు అస్తవ్యస్తమే. ఒక జాతీయతకు మరొక జాతీయత నియమప్రవర్తనలు అగౌరవాలు. స్త్రీ పురుషులకు పరస్పర అసభ్యకర సంభాషణలు అభ్యంతరాలు. పురుషాధిపత్య హాస్యాలు స్త్రీల అవమానాలు. ఇవన్నీ సమాజంలో ఉదార రహిత, అసహన భాగాలు. విస్తృతంగా అనువర్తించే విద్వేష నియంత్రణ చట్టాలు హాస్యం, కళాత్మకత, సృజనాత్మకత, చర్చలేని ఆధిపత్యానికి దారితీస్తాయి. ద్వేషపూరిత, అవమాన ఉపన్యాసాల నియంత్రణ చట్టాలను కొందరి భావాలను నిరోధించడానికే ఉపయోగిస్తారు. ఐరోపా దేశాల్లోనూ ఇప్పుడు ముస్లిం వ్యతిరేక కార్యక్రమాలు పెరిగాయి. ఆ ప్రభుత్వాల ముస్లిం వ్యతిరేక మద్దతును పారదర్శక, ప్రజాస్వామ్య సమాజాలు సమర్థించవు. విద్వేష నియంత్రణ చట్టాలను మైనారిటీల, అణగదొక్కబడిన వర్గాల నోర్లు మూయించడానికి వాడిన ఉదంతాలు చరిత్రలో ఉన్నాయి. నియంత్రణ చట్టాల పక్షపాతంతో ద్వేషం, అసహనం తలెత్తుతాయి. బాధితులకే అన్యాయం జరుగుతుంది. పీడితుల ప్రశాంత నిరసనల నిరాకరణతో అశాంతి, హింస, అసాంఘిక చర్యలు పెరుగుతాయి. సామాజిక విభేదాల, సంఘర్షణల నిలుపుదలకు వాక్ స్వాతంత్ర్యం తప్పనిసరని పరిశోధనలు నివేదిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల, ఇంటర్‌నెట్, స్మార్ట్ ఫోన్ల యుగంలో పాలకవర్గ ఆధిపత్య నియంత్రణ, పాలితవర్గ పక్షపాతం, మత సామరస్యం అవసరం.

# పడగ నీడలో పాత్రికేయం



మన దేశం ప్రజాస్వామ్యమే అయినప్పటికీ రానురాను పాలకుల్లో నియంతృత్వ పోకడలు పెచ్చుమీరుతున్నాయి. పత్రికా స్వేచ్ఛకు అనేక ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి. పత్రికా స్వేచ్ఛ అంటే భావప్రకటన స్వాతంత్ర్యం. దేశంలో జరుగుతున్న పరిణామాలపై నిర్భయంగా అభిప్రాయాన్ని ప్రకటించే స్వేచ్ఛ. అలా ఎవరైనా పాత్రికేయులు తమ విధులను నిర్వర్తిస్తే వారికి రక్షణ కరవై ప్రాణాలతో చెలగాటమాడే దుస్థితి ఎదురైతే పత్రికాస్వేచ్ఛ అన్నది శూన్యమైనట్టే. అంతేకాదు ప్రజాస్వామ్యం కూడా అడుగంటిపోయినట్టే అవుతుంది. ప్రజాస్వామ్యభవనానికి ఉన్న నాలుగు స్తంభాల్లో పాత్రికేయం కూడా ఒకటి అన్న వాస్తవం మరిచిపోరాదు. కానీ ఇప్పుడు చాలావరకు పడగనీడలో పాత్రికేయం బిక్కుబిక్కుమంటూ మనుగడ సాగిస్తోంది. అవినీతిని, అక్రమాలను బయటపెట్టే పరిశోధనాత్మక కథనాలకు ప్రమాదం పొంచి ఉంటోంది. దీనికి తాజా ఉదాహరణ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దైనిక్ జాగరణ్ దినపత్రిక విలేకరి రాఘవేంద్ర వాజ్‌పేయ్‌ని పట్టపగలే కొందరు దుండగులు అత్యంత పాశవికంగా హత్యచేయడం. వాజ్‌పేయ్‌ని కాల్చిచంపి మోటార్ సైకిల్‌ను తగులబెట్టారు. సీతాపూర్‌లో దైనిక్ జాగరణ్ విలేకరిగా పనిచేస్తున్న వాజ్‌పేయి రాస్తున్న వార్తా కథనాలే ఉరితాళ్లుగా మారాయి. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో జర్నలిస్టులపై ఇలాంటి కిరాతక చర్యలు సాగుతుండడం పరిపాటి అయింది. సంఘ విద్రోహులు ఎలాంటి అడ్డూఆపూ లేకుండా విచ్చలవిడిగా పేట్రేగిపోతున్నా ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కానీ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కానీ ఎలాంటి నివారణ చర్యలు చేపట్టకపోవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థకే తీరని కళంకం. చైనా నుంచి నిధులు అందుతున్నాయంటూ 2023లో ఆన్‌లైన్ న్యూస్‌పోర్టల్ న్యూస్‌క్లిక్ కార్యాలయాలపై కేంద్ర ప్రభుత్వమే దాడులు జరిపించడం తీవ్ర సంచలనం కలిగించిన విషయం తెలిసిందే. ఆనాడు ఏకకాలంలో 100కి పైగా ప్రాంతాల్లో సాగిన ఈ తనిఖీల్లో పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు సహా మరి కొంతమంది సీనియర్ జర్నలిస్టులను విచారణ పేరుతో స్పెషల్ సెల్‌కు తీసుకొచ్చినట్టు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రధాన మంత్రి మోడీని, ఆయనకు మద్దతు ఇచ్చే హిందూ జాతీయవాదుల నేతృత్వంలోని పాలకవర్గాన్ని, మతోన్మాదాన్ని తీవ్రంగా విమర్శించడమే న్యూస్‌క్లిక్ సంస్థపై దాడులకు కారణం. స్వతంత్ర జర్నలిస్టులను వేధించడానికి, బెదిరించడానికి ప్రయత్నాలు అదే పనిగా జరుగుతున్నాయి. దాడులకు వ్యతిరేకంగా మాట్లాడిన మానవ హక్కుల ఉద్యమ నేతలు అరుంధతీరాయ్‌కు కూడా బెదిరింపులు తప్పలేదు. ఉగ్రవాద నిరోధక చట్టం, చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా) వంటివి కూడా పాలకులు ఈ సందర్భంగా ప్రయోగిస్తున్నారు. మణిపూర్‌లో సమాచార దిగ్బంధనం చేశారు. జర్నలిస్టుల గళాలు, కలాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. 2023లో మణిపూర్ సంఘర్షణలపై మీడియా కవరేజిపై నివేదికను ప్రచురించిన ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా నిజనిర్ధారణ బృందంపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం శోచనీయం. ప్రజా సమూహాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహిస్తున్నారని, మతపరమైన భావాలను దెబ్బతీసే ఉద్దేశంతో ప్రకటనలు చేస్తున్నారని తదితర తప్పుడు ఆరోపణలతో ఈ ఎఫ్ఐఆర్ దాఖలైంది. ఈ ఎఫ్ఐఆర్‌లో సీమా గుహ, భరత్ భూషణ్, సంజయ్‌కపూర్, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు సీమా ముస్తఫా పేర్లను పోలీసులు చేర్చారు. గుజరాత్ మారణహోమంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మోడీ పాత్రను ఎత్తి చూపిన డాక్యుమెంటరీని రూపొందించి విడుదల చేసిన కొద్ది రోజుల్లోనే దేశంలోని బిబిసి కార్యాలయాలపై ఆదాయపు పన్ను దాడులు జరిగాయి. ఇవి కూడా పత్రికాస్వేచ్ఛకు ముప్పులో భాగంగానే పరిగణించక తప్పదు. 2014 నుంచి పాలనా విధానాల్లోని లోపాలను ఎత్తిచూపే పత్రికల పైన, పాత్రికేయుల పైన దాడులు విపరీతంగా సాగుతున్నాయనడానికి ఎన్నో ఉదాహరణలు కనిపిస్తున్నాయి. రెండేళ్ల క్రితం మన పత్రికా స్వేచ్ఛ ర్యాంకు దారుణంగా పడిపోయిందని రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ అనే సంస్థ బయటపెట్టిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ విడుదల చేసిన తన 21 వ నివేదిక ప్రకారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో మన దేశం 11 ర్యాంకులు కోల్పోయి, 150 నుంచి 161 స్థాయికి పడిపోయింది. అదే సమయంలో పాకిస్థాన్ 150 ర్యాంకులో నిలబడి పత్రికాస్వేచ్ఛలో మనకంటే మెరుగైన స్థానంలో ఉందని సూచించడం ప్రత్యేకించి గమనించవలసిన విషయం. తాలిబన్ల పాలన లోని అఫ్ఘానిస్థాన్ కూడా పత్రికా స్వేచ్ఛలో 152 ర్యాంకు సాధించుకుని మనకంటే మేలనిపించుకోవడం ఆశ్చర్యకరం. మన దేశానికి పొరుగున ఉన్న భూటాన్ 90 వ ర్యాంకులో ఉండగా, శ్రీలంక కూడా మనకంటే గొప్పగా 135 వ స్థానంలో ఉంది. మన దేశంలో జర్నలిస్టులకు భద్రత అన్నది ఎడారిలో ఒయాసిస్‌లా తయారైంది. ఈ విషయంలో భారత్ 172 వ ర్యాంకుకు మహాపతనం చెందింది. మొత్తం 180 దేశాల్లో భారత్ 172 వద్దనే నిలిచి ఉందంటే మనకంటే జర్నలిస్టుల భద్రతలో కేవలం ఎనిమిది దేశాలే ఉన్నాయని తెలుస్తోంది. దేశంలో భావవ్యక్తీకరణకు అపరిమితమైన స్వేచ్ఛ ఉందని పాలకులు పైకి చెబుతుంటారు. కానీ దేశద్రోహం, పరువునష్టం వంటి చట్టాలు వ్యతిరేక మీడియా మీద ప్రయోగించడం ఎలాంటి పత్రికా స్వేచ్ఛ అనుకోవాలో అర్థం కావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో దేశంలో జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని పాత్రికేయ సంఘాలన్నీ ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి.

# ద్వేష ప్రసంగాలతో ఎవరికి మేలు?



విద్వేష ప్రసంగాలను నివారించడంలో ఎలాంటి జాప్యం పనికి రాదని, ఈ విషయంలో వైఫల్యం జరిగితే న్యాయస్థాన ధిక్కారంగా పరిగణించవలసి వస్తుందని మూడేళ్ల క్రితమే సుప్రీం కోర్టు రాష్ట్రాలకు, పోలీస్ విభాగాలకు హెచ్చరించింది. ఏ మతం వారైనా విద్వేష ప్రసంగాలు చేస్తే తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అయినాసరే ఇవి ఆగడం లేదు. దేశంలో ప్రాంతాలకు, భాషలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలసి బతుకుతున్న ప్రశాంతమైన వాతావరణాన్ని భగ్నం చేయడం క్షమించరానిది. దేశంలోని పాలక వర్గాలవారే విద్వేష ప్రసంగాలు చేయడం, అన్యమతస్థులను ద్వేషించడం, అంతః కలహాలకు అవకాశం కల్పించడం జరుగుతోంది. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ ఇలా ఎన్నో రాష్ట్రాల్లో ఓట్ల రాజకీయానికి మతోన్మాదానికి ముడిపెట్టి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం కొంతమంది రాజకీయ నేతలకు ఒక జాడ్యంలా పెరుగుతోంది. బుధవారం పశ్చిమబెంగాల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ విపక్ష నాయకుడు, బిజెపి నేత సువేందు అధికారి మరో పది నెలల్లో రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తామని, అప్పుడు తృణమూల్ కాంగ్రెస్‌లోని ముస్లిం ఎమ్ఎల్ఎలను బయటకు వెళ్లగొడతామని, హిందువులంతా కలిసి తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించుతారని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ బిమన్ బెనర్జీని, ముఖ్యమంత్రి మమతా బెనర్జీని తాము ఓడిస్తామని శపథం చేశారు. ఆయన తీరుకు స్పీకర్ ఆగ్రహం చెంది మార్చి 14 వరకు ఆయనను సస్పెండ్ చేశారు. దీనికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించి ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో వివిధ మతాలు, తెగలు, కులాల వైవిధ్యంతో సామరస్యంగా ప్రజలంతా ఉన్నప్పుడు హిందుత్వం పేరు చెప్పి మరో మతాన్ని, వర్గాన్ని కించపర్చే వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సబబు? అని నిలదీశారు. పశ్చిమబెంగాల్ జనాభాలో 23 శాతం షెడ్యూల్డ్ కులాలు, తెగలు, 33 శాతం ముస్లింలు ఉన్నారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అంచనాగా ఉదహరించారు. మతం, భాష, కులం, ప్రాంతం తదితర ప్రాతిపదికగా విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు చేసేవారికి భారత శిక్షాస్మృతి 153ఎ, 153బి, 295ఎ, 298, 505(1), 505(2) సెక్షన్ల కింద శిక్షలు విధించే అవకాశాన్ని చట్టం కల్పిస్తోంది. కానీ ఆ సెక్షన్ల ప్రకారం బాధ్యులపై గట్టి చర్యలు తీసుకుంటున్న సందర్భాలు మచ్చుకి కూడా కనిపించవు. ఈ విద్వేషాల ప్రసంగాల కేసుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది తప్ప శిక్షలు పడడం లేదు. ఈ నెల 14వ తేదీ శుక్రవారం హోలీ పండగ కాబట్టి ముస్లింలంతా నమాజ్ చేసుకోడానికి బయటకువస్తే ఎవరైనా రంగులు జల్లితే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడతాయని, అందుకే ముస్లింలంతా ఇళ్లల్లోనే ఉండాలని ఉత్తరప్రదేశ్‌లోని సాక్షాత్తు సంభాల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అనూజ్‌కుమార్ చౌదరి హుకుం జారీ చేయడం విచిత్రం. దీనికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గట్టిగా ఆ పోలీస్ అధికారిని మందలించడానికి బదులు సమర్థించారు. పైగా తలపాగా ధరించి ముస్లింలంతా నమాజ్‌కు ఎళ్లాలట. ఆ రోజున శాంతిభద్రతలను పరిరక్షించడానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత కాదా? ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఓ కులం, మతం లేదని బిజెపి నాయకుడే ఒకరు వ్యక్తిగతంగా నిందించడం తీవ్ర చర్చనీయాంశం అయింది. బిజెపి, దాని అనుబంధ సంస్థలకు చెందిన ముఖ్యులు తరచుగా విద్వేష ప్రసంగాలకు పాల్పడుతుండడం పరిపాటి అయింది. గతంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పత్రికల ఇంటర్వ్యూల్లో ముస్లింలు తమ పరిధుల్లో తాము ఉండాలని, ఒకప్పుడు దేశాన్ని పాలించారు గనుక మళ్లీ పాలించాలని వారు కోరుకోకూడదని సెలవిచ్చారు. ఇందులో ఎంత విద్వేషం దాగి ఉందో తెలుస్తుంది. అలాగే ఎవరో వ్యక్తులు చేసే నేరాలను వారి మతస్థులందరికీ ఆపాదించి వారి దుకాణాలను, రెస్టారెంట్లను బహిష్కరించడం లేదా దాడి చేసి ధ్వంసం చేయడం అమానుషం. ఇలాంటి సంఘటన మహారాష్ట్రలో ఇటీవల జరిగింది. మహారాష్ట్ర సింధుర్గ్ జిల్లాలో మాల్వాన్ అనే చిన్న పట్టణంలో పదిహేనేళ్ల ముస్లిం బాలుడు భారత్ పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ చూస్తూ పాకిస్థాన్ అనుకూల నినాదాలు చేశాడని అరెస్ట్ చేశారు. ఆ కుటుంబం నడుపుకుంటున్న చిన్న షాపును ఫిబ్రవరి 25న ధ్వంసం చేశారు. మతం పేరుతో అనేక కేసులు బనాయించి అతని తల్లిదండ్రులను జైలుకు పంపించారు. ఆ బాలుడ్ని పరిశీలన గృహంలో చేర్చారు. అంతేకాదు తరువాత ఈ కుటుంబాన్ని అక్కడ నుంచి తరిమేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన సాగించారు. సుప్రీం కోర్టు తీర్పుకు విరుద్ధంగా ఆ కుటుంబం షాపును బుల్డోజర్లతో ధ్వంసం చేయడంతో ఆ కుటుంబం దిక్కూమొక్కూలేక రోడ్డునపడింది. ఇదే విధంగా ముస్లిం వ్యాపారులను బహిష్కరించాలని మహారాష్ట్రలోని మాధీ గ్రామ రాజ్యసభ రాజ్యాంగ విరుద్ధంగా తీర్మానించడం గమనార్హం. విద్వేషం సమాజంలోని భిన్నవర్గాల మధ్య సఖ్యతను బలి తీసుకుంటుంది. మెజారిటీ, మైనారిటీ అనే తేడా లేకుండా ప్రజలంతా శాంతియుత సహజీవనం సాగించినప్పుడే దేశం భద్రం గా ఉంటుంది. మైనార్టీలను రెచ్చగొట్టే కొద్దీ ఉగ్రవాద శక్తులకు బీజాలు పడే ప్రమాదం ఉంటుంది. రెచ్చగొట్టి కఠినంగా వ్యవహరించడం వల్ల కీడే గాని మేలు జరగదు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 19 ద్వారా భావప్రకటన స్వేచ్ఛనిచ్చింది. అదే సమయంలో దానిపై పరిమితులను కూడా విధించింది. దీనిని గమనించి వ్యవహరించడం ప్రతి భారత పౌరుని బాధ్యత.

## ఒకే వేదికపై ఆడటం అదనపు ప్రయోజనమే..

# విమర్శలతో ఏకీభవిస్తా: స్టార్క్




ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 లో టీమిండియా ఒకే వేదికపై ఆడటంపై విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లు మైకేల్ వాన్, మైకేల్ ఆథర్టన్ తదితరులు భారత జట్టుకు అదనపు ప్రయోజనాలు చేకూరాయని వ్యాఖ్యానించారు.

'హోం అడ్వాంటేజ్'

మరోవైపు.. రెండో సెమీ ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో సౌతాఫ్రికా ఓటమి తర్వాత ప్రొటిస్ స్టార్ డేవిడ్ మిల్లర్ కూడా ఇదే మాట అన్నాడు. ఈ సందర్భంగా తాను ఫైనల్లో న్యూజిలాండ్‌కే మద్దతు ఇస్తానని కూడా మిల్లర్ పేర్కొన్నాడు. తాజాగా.. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ కూడా 'హోం అడ్వాంటేజ్'పై స్పందించాడు. మిగతా జట్లతో పోలిస్తే రోహిత్ సేనకు కొంతమేర లాభం చేకూరిందని.. ఒకే వేదికపై ఆడటం వల్ల టీమిండియాకు మేలు జరిగిందన్న వాదనలతో తాను ఏకీభవిస్తానని తెలిపాడు.

న్యాయంగానే గెలిచారు

అదే సమయంలో.. భారత జట్టు ఈ టోర్నీలో ఎలాంటి మోసానికీ పాల్పడలేదని.. న్యాయంగానే వాళ్లు గెలిచారని స్టార్క్ వ్యాఖ్యానించడం విశేషం. "ఒకే స్టేడియంలో తమ మ్యాచ్‌లన్నీ ఆడటం వల్ల కలిగే లాభాల గురించి రోజూ చర్చ జరుగుతూ ఉంది. అయితే, ఇండియా మాత్రం దుబాయ్ తమకు తటస్థ వేదిక అని వాదించేందుకు అన్ని మార్గాలను ఉపయోగించుకుంటోంది. ఏదేమైనా టీమిండియా నిజాయితీగా ఈ టోర్నీలో గెలిచింది. ఎందుకంటే.. మూడు ఫార్మాట్లలోనూ సుదీర్ఘకాలంగా వాళ్లు అద్భుతంగా ఆడుతున్నారు. అయితే, ఈ టోర్నీ విషయంలో వాళ్లపై వస్తున? విమర్శలు సబబే అనిపిస్తోంది. సెమీ ఫైనల్ ఆడేందుకు న్యూజిలాండ్ పాకిస్తాన్‌కు వెళ్లింది. ఆ తర్వాత వెంటనే ఫైనల్ కోసం దుబాయ్‌కు వచ్చింది. పాకిస్తాన్ ఆతిథ్య దేశమే అయినప్పటికీ వాళ్లూ టీమిండియాతో ఆడేందుకు దుబాయ్‌కు రావాల్సి వచ్చింది. డేవిడ్ మిల్లర్ కూడా ఈ విషయంపై మాట్లాడాడు. అప్పటికప్పుడు విమాన ప్రయాణం చేయడం సులువు కాదని.. తమకు కలిగిన అసౌకర్యం గురించి చెప్పాడు.

ఆ విమర్శలతో ఏకీభవిస్తా

ఏదేమైనా ఒక జట్టు ఎలాంటి ప్రయాణాలు లేకుండా.. ఒకే చోట ఉండి ఆడటం వల్ల కచ్చితంగా లాభపడుతుంది. కాబట్టి.. నేను ఈ విషయంలో టీమిండియాపై వ్యక్తమవుతున్న అభిప్రాయాలతో కచ్చితంగా ఏకీభవిస్తా" అని స్టార్క్ ఫెంటాస్టిక్స్‌టీవీతో పేర్కొన్నాడు. కాగా చాంపియన్స్ ట్రోఫీ-2025కి పాకిస్తాన్ ఆతిథ్యం ఇవ్వగా.. బీసీసీఐ మాత్రం భారత జట్టును అక్కడకు పంపేందుకు నిరాకరించింది. భద్రతా కారణాల వల్ల తమకు తటస్థ వేదికపై ఆడే అవకాశం ఇవ్వాలని ఐసీసీని కోరగా.. ఇందుకు సమ్మతి లభించింది. ఈ నేపథ్యంలో దుబాయ్‌లోనే రోహిత్ సేన తమ మ్యాచ్‌లన్నీ ఆడింది. అయితే, టీమిండియాతో మ్యాచ్‌ల కోసం ఇతర జట్లు దుబాయ్- పాకిస్తాన్ మధ్య ప్రయాణాలు చేయాల్సి వచ్చింది. ఇక ఈ వన్డే టోర్నమెంట్లో భారత్ గ్రూప్ దశలో బంగ్లాదేశ్, పాకిస్తాన్, న్యూజిలాండ్‌లను చిత్తు చేసింది. సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించిన టీమిండియా.. ఫైనల్లో న్యూజిలాండ్‌పై నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందింది. చాంపియన్స్ ట్రోఫీ-2025 విజేతగా అవతరించింది. ఇక ఈ టోర్నీలో భారత్ ఆడిన ఐదు మ్యాచ్‌లలోనూ విజయం సాధించడం విశేషం.

ఆ సత్తా భారత్‌కు మాత్రమే ఉంది

ఈ నేపథ్యంలో స్టార్క్ టీమిండియాపై ప్రశంసలు కురిపించాడు. భారత్‌లో ప్రతిభావంతులైన క్రికెటర్లు చాలా మంది ఉన్నారని, రిజర్వ్ పూల్ సత్తా అసాధారణమని ప్రశంసించాడు. ఒకేరోజు టీ20, వన్డే, టెస్టు మ్యాచ్‌లను ఆడే సత్తా భారత్‌కే ఉందని చెప్పాడు. 'మూడు వేర్వేరు ఫార్మాట్లలో మూడు జట్లను ఒకేరోజు మైదానంలో దింపగలిగే సామర్థ్యం ప్రపంచ క్రికెట్‌లో ఒక్క భారత దేశానికి మాత్రమే ఉంది. ఆసీస్‌తో టెస్టు, ఇంగ్లండ్‌తో వన్డే, దక్షిణాఫ్రికాతో టీ20 ఆడగలదు. ఇదేదో ఆషామాషీగా కాదు! అంతర్జాతీయ క్రికెట్ పోటీకి ఏమాత్రం తగ్గకుండా మూడు టీమిండియా జట్లు ఆడగలవు. ఈ సామర్థ్యం, సత్తా మరే దేశానికి లేదు' అని స్టార్క్ పేర్కొన్నాడు. ప్రపంచ లీగ్ క్రికెట్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అగ్రగామిగా వెలుగొందడం వల్లే ఇంతటి అనుకూలతలు వచ్చాయా అన్న ప్రశ్నకు స్టార్క్ ఆసక్తికర సమాధానమిచ్చాడు.

కేవలం ఐపీఎల్ వల్ల కాదు..

ఇండియన్ ప్రీమియర్ 'ఒక్క ఐపీఎల్ వల్లే ఈ సానుకూలతలని నేననుకోను. మేమంతా (క్రికెటర్లందరూ) కూడా ప్రపంచ వ్యాప్తంగా ఫ్రాంచైజీ లీగ్‌లు ఆడుతున్నాం. కానీ భారత క్రికెటర్లు మాత్రం ఒక్క ఐపీఎల్ మాత్రమే ఆడుతున్న సంగతి మరవొద్దు. ఇక్కడ చూడాల్సింది అనుకూలతలు కావు. రిజర్వ్ బెంచ్ సత్తా. భారత క్రికెట్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ ఆడే బలగం చెప్పుకోదగ్గ స్థాయిలో ఉంది. రోజు రోజుకీ పోటీ క్రికెటర్లు దీటుగా తయారవుతున్నారు. ఐపీఎల్ ఒక పెద్ద టోర్నీ.

కొంత అడ్వాంటేజ్ ఉండొచ్చు. కానీ అంతకుమించిన ప్రతిభ కూడా ఉంది. అదే భారత క్రికెట్ బలగం అవుతోంది' అని చెప్పాడు. మిగతా క్రికెటర్లు ఏడాదికి ఐదారు లీగ్‌లు ఆడుతున్నారని, మరి వారి దేశాల్లోనూ, ఆయా దేశాల్లోనూ లీగ్‌లు జరుగుతున్నప్పటికీ ఒక్క ఐపీఎల్‌కు పరిమితమైన దేశంలోనే పెద్ద సంఖ్యలో క్రికెటర్లు వెలుగులోకి రావడం గొప్ప విశేషమని స్టార్క్ వివరించాడు.

## సెమీస్‌లో ఆస్ట్రేలియాను చిత్తు చేసి.. ఫైనల్లో భారత్

అంతర్జాతీయ మాస్టర్స్ లీగ్-2025 సెమీస్‌లో భారత జట్టు అదరగొట్టింది. ఆస్ట్రేలియా మాస్టర్స్‌ను చిత్తుగా ఓడించి ఫైనల్లో అడుగుపెట్టింది. రాయ్‌పూర్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో ఇండియా మాస్టర్స్ కంగారూలపై ఏకంగా 94 పరుగుల తేడాతో విజయం సాధించింది. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన భారత స్పిన్నర్ షాబాజ్ నదీమ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

ఆరు జట్లు

ఆటకు వీడ్కోలు పలికిన ఆటగాళ్లతో అంతర్జాతీయ మాస్టర్స్ లీగ్ ఈ ఏడాది మొదలైంది. టీ20 ఫార్మాట్లో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్లో ఇండియా మాస్టర్స్, శ్రీలంక మాస్టర్స్, ఆస్ట్రేలియా మాస్టర్స్, వెస్టిండీస్ మాస్టర్స్, సౌతాఫ్రికా మాస్టర్స్, ఇంగ్లండ్ మాస్టర్స్ రూపంలో ఆరుజట్లు పాల్గొంటున్నాయి. భారత్ వేదికగా జరుగుతున్న ఈ లీగ్‌లో సౌతాఫ్రికా, ఇంగ్లండ్ జట్లు లీగ్ దశలోనే నిష్క్రమించగా.. ఇండియా, శ్రీలంక, ఆస్ట్రేలియా, వెస్టిండీస్ సెమీస్‌కు చేరుకున్నాయి. ఈ క్రమంలో గురువారం షాహిద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో తొలి సెమీ ఫైనల్లో ఇండియా- ఆసీస్ తలపడ్డాయి.

సచిన్, యువీ, పఠాన్ సోదరుల మెరుపులు

టాస్ గెలిచిన ఆస్ట్రేలియా మాస్టర్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఇండియా మాస్టర్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 220 పరుగుల మేర భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ అంబటి రాయుడు(5) విఫలం కాగా.. మరో ఓపెనర్, కెప్టెన్ సచిన్ టెండుల్కర్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 30 బంతుల్లో ఏడు ఫోర్ల సాయంతో 42 పరుగులు సాధించాడు. మిగతా వాళ్లలో యువరాజ్ సింగ్ 30 బంతుల్లోనే 59 పరుగులతో దుమ్ములేపగా.. స్టువర్ట్ బిన్నీ 21 బంతుల్లో 36 పరుగులు సాధించాడు. యూసఫ్ పఠాన్ 10 బంతులు ఎదుర్కొని 23 రన్స్ చేయగా.. అతడి సోదరుడు ఇర్ఫాన్ పఠాన్(7 బంతుల్లో 19 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఇక ఇండియా మాస్టర్స్ విధించిన 221 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా మాస్టర్స్ 126 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్, ఓపెనర్ షేన్ వాట్సన్(5) పూర్తిగా నిరాశపరచగా.. షాన్ మార్ష్, బెన్ డంక్ చెరో 21 పరుగులు చేశారు. మిగతా వాళ్లలో నాథన్ రీర్డాన్(21), బెన్ కట్టింగ్(39) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు.

షాబాజ్ నదీమ్‌కు నాలుగు వికెట్లు

భారత బౌలర్లలో స్పిన్నర్ షాబాజ్ నదీమ్ ఏకంగా నాలుగు వికెట్లు కూల్చి ఆసీస్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు. నాలుగు ఓవర్ల బౌలింగ్ కోటా పూర్తి చేసి.. కేవలం 15 పరుగులే ఇచ్చాడు. మిగతా వారిలో పేసర్లు వినయ్ కుమార్(2/10), ఇర్ఫాన్ పఠాన్(2/31) రెండేసి వికెట్లు దక్కించుకోగా.. బిన్నీ ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. స్పిన్ బౌలర్ పవన్ నేగి మూడు ఓవర్ల కోటాలో 13 రన్స్ ఇచ్చి ఒక వికెట్ తీశాడు. ఇక ఇండియా మాస్టర్స్ బౌలర్ల విజృంభణ కారణంగా ఆస్ట్రేలియా 18.1 ఓవర్లలో 126 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఫలితంగా 94 పరుగులతో ఘన విజయం సాధించిన ఇండియా ఫైనల్‌కు దూసుకువెళ్లింది. ఇక శుక్రవారం జరిగే రెండో సెమీ ఫైనల్లో శ్రీలంక- వెస్టిండీస్ తలపడనున్నాయి. ఇందులో గెలిచిన జట్టు ఆదివారం టైటిల్ పోరులో ఇండియా మాస్టర్స్‌ను ఢీకొట్టనుంది.





## 2007 టీ20 వరల్డ్ కప్ మోడ్‌లోకి యూవీ!

# వింటేజ్ షాట్లతో ఆస్ట్రేలియా బౌలర్ల బెండు తీసాడుగా!

క్రికెట్‌లో కొన్ని దృశ్యాలు ఎప్పటికీ మారవు, వాటిలో యువరాజ్ సింగ్ ఆస్ట్రేలియన్ బౌలర్లను చిత్తు చేయడం ఒకటి. 2007 టి20 ప్రపంచకప్‌లో సెమీ-ఫైనల్‌లో ఆసీస్‌పై విరుచుకుపడ్డ యువీ, 2025 ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ (%×మీా) ు%20 సెమీ-ఫైనల్‌లో అదే ఘనతను మరోసారి ప్రదర్శించాడు. గడియారాన్ని వెనక్కి తిప్పుతూ, తనదైన వింటేజ్ సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించాడు. 2007లో దూకుడైన ఇన్నింగ్స్‌తో ఆసీస్ బౌలింగ్‌ను తునాతునకలు చేసిన యువరాజ్, ఈసారి కూడా రాయ్‌పూర్‌లో అదే రీతిలో విరుచుకుపడ్డాడు. అప్పట్లో 30 బంతుల్లో 70 పరుగులు చేసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పిన యువరాజ్, ఇప్పుడు అదే పర్ఫార్మెన్స్‌ను మరలా ప్రదర్శించాడు. అభిమానులు '2007 మేజిక్ మళ్లీ' అంటూ గట్టిగా గోలలు చేయడం విశేషం. యువరాజ్ తన ఆటను సాధారణంగా నెమ్మదిగా ఆరంభించడు, ఈ మ్యాచ్‌లో కూడా అదే జరిగింది. పవన్ నేగి అవుట్ అయిన వెంటనే క్రీజులోకి వచ్చిన యువరాజ్, సమయాన్ని వృథా చేయకుండా వెంటనే దాడికి దిగాడు. ఏడో ఓవర్ ఐదో బంతికి ఎడమచేతి వాటం స్పిన్నర్ జేవియర్ డోహెర్టీ బంతిని వేయగా, యువరాజ్ ఒక క్షణం కూడా ఆలోచించకుండా తన హై బ్యాక్‌లిఫ్ట్‌తో బంతిని లాంగ్-ఆన్ మీదుగా స్టాండ్స్‌లోకి పంపాడు. ఆ ఒక్క షాట్‌తో స్టేడియం హోరెత్తిపోయింది, అభిమానులు 2007 నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. భారత మాస్టర్స్ జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. 13 ఓవర్లు ముగిసే సరికి 132/3తో మెరుగైన స్థితిలో ఉంది. యువరాజ్ అప్పటికే 26 బంతుల్లోనే 52 పరుగులు సాధించి, ఆరు సిక్సర్లు బాదాడు. మరో ఎండ్‌లో స్టువర్ట్ బిన్నీ 2 పరుగులతో నిలిచి ఉన్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలో సచిన్ టెండూల్కర్ 42 పరుగులు చేయగా, అంబటి రాయుడు (5), పవన్ నేగి (14) త్వరగా అవుటయ్యారు. కానీ యువరాజ్ క్రీజులో ఉండటంతో భారత్ భారీ స్కోరుపై దృష్టి సారించింది. అతని దూకుడు బ్యాటింగ్ చూసి అభిమానులు 2007 సెమీ-ఫైనల్‌ను గుర్తు చేసుకున్నారు. షేన్ వాట్సన్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా మాస్టర్స్ టీమ్, యువరాజ్ దెబ్బకు పూర్తిగా నష్టపోయింది. డోహెర్టీ లెఫ్ట్-ఆర్మ్ స్పిన్ బౌలింగ్‌ను యువరాజ్ తునాతునకలు చేశాడు. 2007లో డర్బన్‌లో యువరాజ్ ఆస్ట్రేలియా బౌలింగ్‌ను చిత్తుచేసినట్లుగానే, ఈసారి కూడా అదే మజాను అభిమానులు ఆస్వాదించారు.




## సెకండ్ హ్యాండ్ స్మార్ట్‌ఫోన్..

# ఈ ప్రీమియం ఫోన్లు చాలా చౌక ధరలకు..





మీరు మంచి, అధిక నాణ్యత గల స్మార్ట్‌ఫోన్‌ను కొనాలనుకుంటున్నారు. కానీ బడ్జెట్ లేకపోవడం వల్ల మీరు దానిని కొనలేరు. దీంతో మీరు సెకండ్ హ్యాండ్ స్మార్ట్‌ఫోన్‌ను కూడా కొనుగోలు చేయవచ్చు. మీరు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో తక్కువ ధరల్లో మంచి ఫీచర్స్ ఉండే స్మార్ట్‌ఫోన్‌లను కనుగొనవచ్చు. స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేసేటప్పుడు చాలా మందికి ఒకే ప్రశ్న ఉంటుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేయడం ప్రయోజనకరంగా ఉంటుందా లేదా హానికరంగా ఉంటుందా? ఆన్‌లైన్‌లో చౌకగా ఏ స్మార్ట్‌ఫోన్‌లు లభిస్తాయి అనే దాని గురించి తెలుసుకుందాం.

ఈ ఫోన్లు ఎలా ఉంటాయి?

ఈ స్మార్ట్‌ఫోన్‌లు కొత్తవి కావు. కానీ అవి ఉపయోగించలేనింత పాతవి కావు. కొత్త స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసేటప్పుడు చాలా మంది ఆన్‌లైన్ ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను సద్వినియోగం చేసుకుంటారు. చాలా మందికి తరచుగా ఫోన్లు మార్చే అలవాటు ఉంటుంది. మార్కెట్లో కొత్త ఫోన్ రాగానే, ఈ వ్యక్తులు రెండు మూడు నెలలుగా వాడుతున్న ఫోన్‌ను అమ్మేసి కొత్తది తీసుకుంటారు. ఈ ఫోన్లు కొన్ని రోజులు లేదా నెలల పాటు చెల్లుబాటు అవుతాయి. ఎక్స్ఛేంజ్ ఆఫర్ల ద్వారా అమ్ముడవుతాయి. చాలా సార్లు ఈ ఫోన్‌లు ఒక సంవత్సరం కూడా ఉపయోగించి ఉండవు. చిన్న లోపాలు లేదా అసంతృప్తి కారణంగా వాటిని అప్‌డేట్ చేసి తిరిగి విక్రయిస్తారు. అప్పుడు తిరిగి ఇచ్చిన ఫోన్‌లోని కొన్ని చిన్న లోపాలను సరిచేస్తారు. దీని తరువాత ఈ ఫోన్లు సరికొత్తగా మారతాయి. ఈ స్మార్ట్‌ఫోన్‌లను ఆన్‌లైన్‌లో విక్రయిస్తారు. ఈ ఫోన్ ధర ఇతర కొత్త ఫోన్ల కంటే చాలా తక్కువ. మీరు దీన్ని ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు Amazon-Flipkart, Cashify లలో చూడవచ్చు.

ఒప్పో రెనో 10:

మీరు ఈ సిల్వర్ గ్రే కలర్ స్మార్ట్‌ఫోన్‌ను ఒప్పో నుండి కేవలం రూ.18,999కి కొనుగోలు చేయవచ్చు. అయితే ఈ స్మార్ట్‌ఫోన్ అసలు ధర రూ.38,999. కానీ ఈ ఫోన్ పునరుద్ధరించి తర్వాత దీన్ని తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు. ఈ ఒప్పో బ్రాండ్ ఒక సంవత్సరం వారంటీని కూడా అందిస్తోంది. అమెజాన్ ప్లాట్‌ఫామ్‌లో అందించిన సమాచారం ప్రకారం ఈ ఫోన్ అన్ని విధులను పరీక్షించారు. ఒప్పో రెనో 10 స్మార్ట్‌ఫోన్ 8 జీబీ ర్యాదించిన సమాచారం ప్రకారం ఈ ఫోన్ అన్ని విధులను పరీక్షించారు. ఒప్పో రెనో 10 స్మార్ట్‌ఫోన్ 8 జీమ్ ం 256 జీబీ స్టోరేజ్ వేరియంట్‌లో వస్తుంది.

పోకో F4 5G:

మీరు 12 GB RAM, 256 GB స్టోరేజ్ వేరియంట్‌తో ఈ Poco స్మార్ట్‌ఫోన్‌ను రూ.14,999కి కొనుగోలు చేయవచ్చు. అలాగే, ఈ ఫోన్‌ను కొనుగోలు చేసేటప్పుడు క్రెడిట్ కార్డ్ ఉపయోగించి రూ.1,000 వరకు తగ్గింపు పొందవచ్చు.

## 2028 నాటికి 5.7 ట్రిలియన్ డాలర్లు జర్మనీని అధిగమించి ముందుకు మోర్గాన్ స్టాన్లీ అంచనా




# మూడేళ్లలో మూడో అతిపెద్ద ఎకానమీ..

న్యూఢిల్లీ: భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా 2028 నాటికి అవతరిస్తుందని మోర్గాన్ స్టాన్లీ అంచనా వ్యక్తం చేసింది. ప్రపంచంలోనే అత్యంత డిమాండ్ ఉన్న వినియోగ మార్కెట్‌గా భారత్ మారుతోందంటూ.. స్థూల ఆర్థిఎక స్థిరత్వానికితోడు, మెరుగైన మౌలిక వసతులతో ప్రపంచ ఉత్పాదకతలో భారత్ తన వాటా పెంచుకోనున్నట్టు తెలిపింది. 2023 నాటికి 3.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్.. 2026 నాటికి 4.7 ట్రిలియన్ డాలర్లకు విస్తరించడం ద్వారా యూఎస్, చైనా, జర్మనీ తర్వాత నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని అంచనా వేసింది. 2028లో 5.7 ట్రిలియన్ డాలర్లతో జర్మనీని అధిగమించి భారత్ మూడో స్థానానికి చేరుతుందని పేర్కొంది. 1990లో ప్రపంచంలో 12వ స్థానంలో భారత్ ఉన్నట్టు తన నివేదికలో గుర్తు చేసింది. ఆ తర్వాత 2000 నాటికి 13వ స్థానానికి దిగిపోయిందని..తిరిగి 2020లో 9వ ర్యాంక్‌నకు, 2023లో 5వ స్థానానికి మెరుగుపడినట్టు వివరించింది. ప్రపంచ జీడీపీలో 3.5 శాతంగా ఉన్న భారత్ వాటా 2029 నాటికి 4.5 శాతానికి చేరుతుందని తెలిపింది.

2035 నాటికి 10.3 ట్రిలియన్ డాలర్లు..

భారత ఆర్థిక ప్రగతి విషయమై మోర్గాన్ స్టాన్లీ మూడు రకాల అంచనాలు వేసింది. "బేర్ కేసులో (ప్రతికూల పరిస్థితుల్లో) భారత ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి ఉన్న 3.65 ట్రిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2035 నాటికి 6.6 ట్రిలియన్ డాలర్లకు విస్తరించొచ్చు. బేస్ కేసులో (తటస్థ పరిస్థితుల్లో) 8.8 ట్రిలియన్ డాలర్లకు.. బుల్ కేసులో (సానుకూల పరిస్థితుల్లో) 10.3 ట్రిలియన్ డాలర్లకు వృద్ధి చెందుతుంది"అని తెలిపింది.

2025లో తలసరి ఆదాయం 2,514 డాలర్లుగా ఉంటే బేర్ కేసులో 4,247 డాలర్లకు, బేస్ కేసులో 5,683 డాలర్లకు, బుల్ కేసులో 6,706 డాలర్లకు వృద్ధి చెందుతుందని అంచనా వేసింది. "అంతర్జాతీయ ఉత్పాదకతలో భారత్ వచ్చే దశాబ్ద కాలంలో తన వాటాను పెంచుకుంటుంది. జనాభాలో వృద్ధి, స్థిరమైన ప్రజాస్వామ్యం, విధానపరమైన మద్దతుతో స్థూల ఆర్థిక స్థిరత్వం, మెరుగైన మౌలిక వసతులు, పెరుగుతున్న వ్యాపార వర్గం, సామాజిక పరిస్థితుల్లో మెరుగుదల అనుకూలించనున్నాయి"అని మోర్గాన్ స్టాన్లీ నివేదిక తెలిపింది.

అతిపెద్ద వినియోగ మార్కెట్

ప్రపంచంలో టాప్ వినియోగ మార్కెట్‌గా భారత్ అవతరించనుందని మోర్గాన్ స్టాన్లీ అంచనా.

ఇంధన పరివర్తనం దిశగా భారత్ అతిపెద్ద మార్పును చూడనుందని.. జీడీపీలో రుణ నిష్పత్తి పెరుగుతోందని, అదే సమయంలో జీడీపీలో తయారీ రంగం వాటా సైతం వృద్ధి చెందుతోందని పేర్కొంది.

ఆర్థిక వ్యవస్థ కోలుకుంటోంది..

ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ కోలుకుంటోందని మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. "ఇటీవలి వారాల్లో అధిక ఫ్రీక్వెన్సీ సంకేతాలు మిశ్రమంగా ఉన్నాయి. కానీ, కొన్ని నెలల క్రితంతో పోల్చి చూస్తే మెరుగ్గా ఉన్నాయి. ద్రవ్య, పరపతి విధాన మద్దతుకుతోడు, సేవల ఎగుమతులు పుంజుకోవడంతో 2024 ద్వితీయార్ధంలో మందగమనం నుంచి వృద్ధి కోలుకుంటుందని భావిస్తున్నాం"అని పేర్కొంది. 2024-25లో జీడీపీ 6.3 శాతం మేర, 2025-26లో 6.5 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది.రానున్న రోజుల్లో వినియోగం అన్ని విభాగాల్లోనూ కోలుకోవచ్చంటూ.. ఆదాయ పన్ను తగ్గింపు పట్టణ డిమాండ్‌కు ప్రేరణనిస్తుందని, గ్రామీణ వినియోగానికి మద్దతుగా నిలుస్తుందని పేర్కొంది. 2024-25లో ద్రవ్యోల్బణం 4.9 శాతంగా, 2025-26లో 4.3 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది. సేవల ఎగుమతుల్లో ఉన్న వృద్ధి వస్తు ఎగుమతుల్లో ఉన్న బలహీనతను కొంత వరకు భర్తీ చేస్తుందని తెలిపింది. అంతర్జాతీయంగా మందగమనం లేదా సమీప కాలంలో మాంద్యం వంటి పరిస్థితులు తలెత్తితే అవి తమ అంచనాలకు సవాలు కాగలవని.. అలాంటి పరిస్థితుల్లో 2025లో భారత ఈక్విటీలు గరిష్ట స్థాయిలకు దూరంగా ఉండొచ్చని పేర్కొంది.

## ఈ 8 ఆహారాలు గుండెకు రక్షణ.. ఇది ఆరోగ్య నిపుణులు సూచన..!




: మన జీవనశైలి బాగుంటేనే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రెగ్యులర్ ఎక్సర్‌సైజ్‌తోపాటు డైట్ కూడా కీలకం. అయితే కొన్ని ఆహారాలు గుండెకు రక్షణ కవచంలా నిత్యం కాపాడుతాయట. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ ఆహారాలు ప్రధానంగా మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించేస్తాయి. దీంతో హార్ట్ అటాక్ సమస్య రాదు. అంతేకాదు వీటిలో ఖనిజాలు పుష్కలం ఇది మీ గుండెను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది.

ఆలివ్ ఆయిల్..

ఇది మన డైట్‌లో కచ్చితంగా ఉండాల్సిందే. ప్రధానంగా ఎక్స్ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమై కొవ్వులు ఉంటాయి. ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించేస్తుంది.దీంత కార్డియో ఆరోగ్యం బాగుంటుంది. గుండె సమస్యలు మీ దరిచేరకుండా ఉంటాయి.

అవకాడో..


అవకాడోలో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. అంతేకాదు అవకాడోలో పొటాషియం ఉంటుంది. ఇది కూడా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంద. రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. తద్వారా గుండె పోటు సమస్య కూడా తక్కువగా ఉంటాయి. అవకాడో మన శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను సైతం పెంచుతాయి.

డార్క్ చాకొలేట్..

ఇందులో ఫ్లేవనాయిడ్స్ పుష్కలం. కోకోవా శాతం అధికంగా ఉండే డార్క్ చాకొలేట్‌లు మాత్రమే తినండి. ఇది గుండె ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం. అంతేకాదు రక్తసరఫరాను సైతం మెరుగు చేస్తుంది. డార్క్ చాకొలేట్స్ రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.

వెల్లుల్లి..

వెల్లుల్లిలో అల్లిసిన్ ఉంటుంది. గత వందల ఏళ్లుగా దీన్ని వినియోగిస్తారు. ఇందులో ఔషధ గుణాలు ఉంటాయి. వెల్లుల్లి కూడా రక్తంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. ఇది రక్తసరఫరాను పెంచి గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది.




ఆకుకూరలు..

ఆకుకూరల్లో విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. వీటిని తరచూ తినాలని ఆరోగ్య నిపుణులు కూడా సూచిస్తారు. ప్రధానంగా పాలకూర, కాలే వంటి ఆకుకూరలు తినాలి. ఇవి బీపీని కూడా తగ్గిస్తాయి. అంతేకాదు గుండె పోటు ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

బెర్రీ పండ్లు..

బెర్రీ జాతికి చెందిన పండ్లు తరచూ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ, రాస్బెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఆక్సిడేటీవ్ స్ట్రెస్ తగ్గిస్తాయి. కార్డియో ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

సాల్మాన్..

సాధారణంగా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. సాల్మాన్ చేప చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. వారంలో రెండుసార్లు ఈ చేప తినాలి. దీంతో మీ గుండె దృఢంగా మారి పనితీరు కూడా మెరుగు చేస్తుంది.

వాల్‌నట్స్..

ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. వాల్‌నట్స్‌లో ఉండే ఫైబర్ గుండె పనితీరును మెరుగు చేస్తుంది. ప్రతిరోజూ నానబెట్టిన వాల్‌నట్స్ తింటే రక్తంలో చెడు కొలెస్ట్రాల్ నిర్వహిస్తాయి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com